ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

★ ఉదయం Regd A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110625

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజూయల్ 99 అం॥ వరకు	
కంట్రాక్టు కాలం అం॥15	4-00
100 అం॥ 12 నెలలు	3-00
కాంపెనీలు టెండరుకోరు నోటీసులు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-00

సంపుటి:3 సంచిక 232 * సికిందరాబాద్ 27-5-1963 సోమవారం * 6 పేజీలు; 7 నయా పైసలు

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల వ్యవహారం

పర్యవేక్షకుని నియమించాలని నెహ్రూకు పి. సి. సి అభ్యర్థన

కార్యవర్గం తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఆరుగురు సభ్యుల వాకౌట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 26

రాబోయే ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలను పర్యవేక్షించడానికి ఒక పర్యవేక్షకుని సూచించవలసిందిగా కాంగ్రెస్ అధినేత శ్రీ జవహర్ లాల్ నెహ్రూను కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం వేడుకతీర్మానం ఆమోదించింది

ఈ తీర్మానాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రతిపాదించారు. ఆంధ్ర కాంగ్రెసు వాదులలో "ప్రజ్వలితమై" ఉన్న సంబంధాల దృష్ట్యా "పర్యవేక్షకుని" నియామకం అవసరమని తీర్మానం పేర్కొంటున్నది. లేనట్లయితే ఎన్నికలు వ్యాయబద్ధంగా, సంస్థకు గౌరవం లేకుండా విధంగా జరుగుతాయన్న హామీలేదని కూడా తీర్మానం పేర్కొంటున్నది

వి. బి. రాజు ప్రభృతులు వాకౌట్

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వాదుల ముఖ్యతగా దాల్లో కొత్త మలుపును ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించడానికి ముందు శ్రీ వి బి రాజు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య శ్రీ కొట్ట నీలకంఠస్వామి, శ్రీ కంచిసేవల్లి వెంకటరామారావు, శ్రీ జహ్నాథ రెడ్డి, శ్రీ మూరి రాజు సమావేశంనుండి వాకౌట్ చేశారు.

రఘురామయ్య ప్రసంగపట్ట అభ్యంతరం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పత్రికావిలేఖరులకు సమావేశం వివరాలను గురించి తెలియజేస్తూ ఇటీవల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య తెలంగాణా పర్యటన సందర్భంలో అనుసరించిన పర్యటించిన శ్రీ కొండా రఘురామయ్య ప్రసంగాలు వాతావరణాన్ని ఘోరంగా కలుషితం చేశాయన్నారు.

శ్రీ రఘురామయ్య తమ ప్రసంగాల్లో ఆంధ్రప్రజాజీవితంలోని విలువలను పెచ్చు పెరిగి పోతున్నదంటూ ఈ ధోరణిని తీవ్రంగా ఖండించారు.

కేవలం ఒకవ్యక్తి ప్రసంగాలు వాతావరణాన్ని పూర్తిగా ఎలా మార్చగలగాయని ప్రశ్నించగా ప్రస్తుత పరిస్థితి ఏర్పడటానికి ఇతర కారణాలు కూడా తోడ్పడాయని శ్రీ బ్రహ్మయ్య అన్నారు

పి ఆర్ ఓపై విశ్వాసరాహిత్యం

పి సి సి నియమించిన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుపై అవిశ్వాసం ప్రకటించడమే ప్రస్తుత తీర్మాణం ఆమోదించడంలోని ఉద్దేశ్యమా అని ప్రశ్నించగా శ్రీ బ్రహ్మయ్య వ్యాఖ్యానిచ్చ నిరాకరించారు పి. ఆం. ఓ తో సహకరించడం ప్రశ్నే లేదని ఆయన అన్నారు

శ్రీ వి. బి. రాజు ప్రభృతులు వాకౌట్ చేసిన తర్వాత కూడా అధ్యక్షపర్యటనకి వెంబడిన మరో సభ్యుడు శ్రీ మంతెన వెంకట్రాజు సమావేశంలోనే ఉన్నారు

ఉభయపక్షాల మధ్య శ్రీ సంజీవ రెడ్డి రాజీ సాధించడానికి పూనుకోవాలని శ్రీ వెంకట్రాజు సూచించినట్లు శ్రీ బ్రహ్మయ్య చెప్పారు

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షునిపై ఆరోపణలు చేస్తూ అధిపానవరానికి లేఖ వ్రాసినందుకు కొందరు సభ్యులు మాత్రమే నిన్నటి కార్యవర్గసమావేశంలో అభ్యంతరం తెలిపారని ఏ తెంగాలో లేని అంశాన్ని గురించి చర్చించ వలసిందిగా వారు కార్యవర్గాన్ని కోరారని 28 మంది సభ్యులలో 13 మంది శ్రీ వి. బి. రాజు కోరినట్టుగా తమ భిన్నాభిప్రాయాన్ని సమోదు చేసుకొనవలసినదిగా కోరలేదని కార్యవర్గం నేడు మరో తీర్మానం ఆమోదించిందని కూడా శ్రీ బ్రహ్మయ్య తెలియజేశారు

పి. సి సి అధ్యక్షుడు రూపొందించిన ఏ ఐడాపై పరిశీలన సాగించడానికి పి సి సి. ప్రతినిధుల సమావేశం ఏర్పాటుకు అధ్యక్షునికి అధికారమిస్తూ కార్యవర్గం మరో తీర్మానం ఆమోదించింది

సభ్యత్వ పరిశీలన సంఘంనిలిపివేత

పి సి సి ఉపాధ్యక్షుడు శ్రీ చెంగల్రాయ నాయుడు శ్రీ పి తిమ్మారెడ్డి శ్రీ జె వెంగళరావుతో కూడుకున్న ఒక ఉపసంఘాన్ని సభ్యత్వ పరిశీలన కోసం నియమిస్తూ కార్యవర్గం తీర్మానించింది

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ పి సి సి.

(మిగతా 6వ పేజీలో)

శ్రీ మనూభాయ్ షా బ్రసెల్స్ చేరిక

బ్రసెల్స్, మే 26 (రాయిటర్)

భారత అంతర్జాతీయ వాణిజ్యశాఖా మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడిక్కడికి చేరారు. ఆయన ఇక్కడ ఉండే ఐదు రోజులలో బెల్జియం అధికారులతోను యూరప్ ఉమ్మడి మార్కెట్ రాజ్యాల ప్రతినిధులతోను చర్చలు జరుపుతారు.

బెల్జియం విదేశ వాణిజ్య సాంకేతిక శాఖల మంత్రి మారిస్ ఫిగిర్ తాను, ఆర్థిక మంత్రి అండ్రీడి స్వేతోను శ్రీ షా ఇండియా బెల్జియం సంబంధాలను గురించి చేరు చర్చిస్తారు.

ఉమ్మడి మార్కెట్ నిర్వాహక మండలి అధ్యక్షులు వాల్టర్ హాల్ స్టేయిను తాను విదేశ సంబంధాల ప్రధానాధికారి జీమజేతోను మంగళవారంనాడు సంభాషణలు జరుపుతారు.

కమ్యూనిస్టుల పట్ల సౌమ్య విధానం ప్రమాదకరం

శ్రీ యస్. బి గిరి హెచ్చరిక

హైదరాబాద్, మే 26 ఎయస్ యస్

కమ్యూనిస్టుల పట్ల మెతక విధానం అవలంబించడం భావ్యంకాదని కేరళ మార్క్సిస్ట్ ఫోరం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు శ్రీ యస్ బి గిరి నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

కమ్యూనిస్టు డెలెమ్యూలను కేరళ మండి విడుదల చేయాలని పాగిస్తున్న ప్రచారానికి మోసపోవద్దని కూడా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

తమవిధ్వంసక కార్యక్రమాన్ని బయటికి పొక్కనియకుండా పాకక్షక్యంగా వ్యవహరిస్తూ తమ నాయకులను విడుదల చేయాలని అతిగడుసుగా ప్రచారం పాగిస్తున్నారని కైవా దురాక్రమణ దృష్ట్యా అత్యవసర పరిస్థితి ప్రకటించడ జరిగిందని కైవా దురాక్రమణ అంతమొందే వరకు వెనక్కుతగ్గడం భావ్యం కాదని ఆయన అన్నారు.

ఆగ్నేయాసియాలోని భారతదౌత్యాధికారుల సమావేశం

నేడే న్యూఢిల్లీలో ప్రారంభం

గాంగ్టక్, మే 26 (పిటిఐ)

భారత సరిహద్దులలో చైనా పోరుల కేంద్రీకరణ జరుగుతున్నప్పటికి భూటాన్ లో పరిస్థితి సామూలుగానే ఉన్నదని భూటాను పిక్కిమ్ భారత రాజకీయాధికారి శ్రీ ఎస్ డి బహదూర్ సింగ్ తెలిపారు.

భూటానులో పర్యాటకులు గురి ఝుల పాటు పర్యటన జరిపి తిరిగి వచ్చిన అనంతరం విన్న ఇక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

భూటాను దర్శకులకు ఆ ప్రభుత్వం తగు చర్యలు గైకొంటున్నది రక్షణ సన్నాహాలలో ప్రజలకు కొడగ విస్వదం ప్రారంభించారని భారత సైనికాధికారుల పహాయంతో సైనిక శిక్షణ నిస్పదం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

భూటాన్ విద్యార్థులు తమ చదువు కొనసాగించు కోవడానికి కొంత మందిని ఇండియాకు తిరిగిపంపడానికి భూటాను ప్రభుత్వం నిశ్చయించినదని ఆయన తెలిపారు. భారతదేశంపై చైనా దాడి జరిపిన అనంతరం రక్షణ సన్నాహాలలో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం ఈ విద్యార్థులను భూటానుకు పిలిపించుకొనడం జరిగింది.

భౌగోళిక పరిశోధనలపై నేడే నగరంలో చర్చాగోష్ఠి ప్రారంభం

హైదరాబాదు మే 26 (పిటిఐ)

ద్వివత్సర కల్పం ప్రాంతంలో భౌగోళిక-సహజ పరిస్థితుల పరిశోధనల గురించి చర్చ ఇక్కడ ప్రారంభం అవుతున్నదని అయిదు రోజుల చర్చా గోష్ఠి భారత

(మిగతా 6వ పేజీలో)

రాజకోట్ ఉపఎన్నిక: 40 శాతం పోలింగ్ జరిగినట్టు అంచనా

రాజకోట్, మే 26 (పిటిఐ)

నేడు రాజకోట్ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలలో మొత్తం 39200 మంది ఓటర్లలో సుమారు 40 శాతం ఓటు చేసినట్టు అంచనా వేయడం జరుగుతున్నది

స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్ ఆర్ మసానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జెకాలాల్ బోషీకి ముఖాముఖి పోటీ జరిగింది పోటీ నుండి విరమించు కొంటున్నట్టు మూడవ అభ్యర్థి ప్రకటించడంతో నియోజక వర్గంలో ముఖా ముఖి పోటీకి దారి తీసింది

శ్రీ యు ఎస్ ఢేబర్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు అధ్యక్షుడుగా నియమితులు కావడంతో తాను తన సభ్యత్వానికి రాజీనామా చేసినందున ఈ ఉప ఎన్నిక జరగవలసి వచ్చింది

అమోహాలో నాగేలుపు ప్రభుత్వ బలంపై ప్రజావిజయం

—కృపలానీ

బొంబాయి మే 26 (పిటిఐ)

అమోహా పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తన గెలుపు ప్రభుత్వ బలంపై ప్రజల విజయం అని శ్రీ కృపలానీ నేడిక్కడ ప్రకటించారు

ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెసు యావచ్ఛక్తిని వినియోగించి నందున తన గెలుపు కేవలం "దైవికం"మని వర్ణించవచ్చునని శ్రీ కృపలానీ అన్నారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వును ప్రసావిస్తూ మరో దేశంలో అయితే ఈలాంటి చర్య తిరుగుబాటుకు దారితీసి ఉండేదని కాని ఈ దేశంలో ఒక్క నిరసన సభ అయినా జరగలేదని ప్రభుత్వం చేసే ప్రతి విని ప్రజలు అంగీకరించారని ఆయన అన్నారు.

పథకాలని శోధనలలో ఒకరు పంపిన ప్రశ్నకు సమాధానంచెబుతూ "ప్రధాని నెహ్రూతో సహకరించాలనే కాంగ్రెస్ యతమత మైచున్నాము" అని శ్రీ కృపలానీ సమాధాన మిచ్చారు: అయితే వాతో సహకరించడానికి ప్రధాని సమ్మతిమిస్తారా?" అని శ్రీ కృపలానీ ఎదురుప్రశ్న వేశారు.

మనసా, వాచా, కర్మణా మాతృభూమిని సేవించు

బలిమెల ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు సమావేశం

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 3.5 కోట్ల ఖర్చుకు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 26

బలిమెల ప్రాజెక్టు సంయుక్త కంట్రోలు బోర్డు నేడు ఇక్కడ సమావేశమై ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డామ్ నిర్మాణానికి మూడున్నర కోట్లు ఖర్చుచేయడానికి నిర్ణయించింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ అయిన విశ్వనాథ పట్నాయక్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

డామ్ నిర్మాణంలో ఇంతవరకు పాగిన పనిని బోర్డు సమీక్షించి ఈ డామ్‌కు అనుబంధంగా విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని ఆంధ్ర పాంతంలో నెలకొల్పే విషయమై సర్వ ఇరిగేషను విద్యుచ్ఛక్తి సంస్థ స్థాపన గురించి సదస్సులో జరుగనున్న బోరు వచ్చే సమావేశంలో తుది నిర్ణయం గైకొనడం జరుగుతుంది.

సిబ్బంది నియామకం

ఈ ప్రాజెక్టుకు అవసరమైన సిబ్బంది రిక్రూట్ మెంట్ సమస్యపై కూడా సమావేశంలో చర్చ జరిగింది

ఒరిస్సా నుండి 60 శాతం ఆంధ్రప్రదేశ్ నుండి 50 శాతం సిబ్బందిని రిక్రూట్ చేయడానికి అంగీకారం కుదిరింది. ఒరిస్సా కోటా ఇదివరకే పూర్తయినదని సమావేశంలో తెలియచేయడం జరిగింది.

ఒరిస్సా ప్రభుత్వం కన్ సల్టింగ్ చీఫ్ ఇంజనీరు బోర్డు కార్యదర్శి అయిన శ్రీ త్రిపాఠి సమావేశాన తరువాత పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ డామ్ నిర్మాణంలో తక్కిన పనులు ఏ కారణం వలన కొనసాగుతున్నదని ఎలుగనప్రణాళిక రెండవ సంవత్సరాంతరానికి డామ్ నిర్మాణంపూర్తి కాగలదని భావిస్తున్నట్టు తెలియచేశారు

ఎగువసీలేరు ప్రాజెక్టు

240 మెగావాట్లవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని అభిమతమున్న ఎగువ సీలేరు హైడెల్ ప్రాజెక్టు పూర్తిఅయినప్పుడు బలిమెలవద్ద డామ్ నిర్మాణానికి సంకల్పించారు ఈ డామ్‌వద్ద 130 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది నిర్మాణవ్యయం 24 కోట్ల రూపాయలు. ఈ ఖర్చును ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలు తెరవగంభాగిస్తాయి

ఉభయ రాష్ట్రాల మధ్య సంకటాలు జరిగిన ఒప్పందంప్రకారం బలిమెల డామ్ నిర్మాణానికి మూడవప్రణాళికాలంలో పదికోటు ఖర్చు చేయడానికి అవకాశం ఏర్పరిచారు. అయితే ఆంధ్రప్రదేశ్ తన వాటాలో మూడవ ప్రణాళికా కాలంలో మూడు కోటు మాత్రమే ఇస్తుంది.

కేంద్ర ప్రభుత్వ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ సైట్ మంత్రి శ్రీ ఎ వి అంగేకర్, ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇరిగేషన్ శాఖ మంత్రులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ఇతర అధికారులు బోర్డు సమావేశానికి హాజరైనారు.

డామ్ నిర్మాణం గురించి ఆంధ్రప్రదేశ్ సూచించిన కొన్ని సూచనలను పరిశీలించిన అనంతరం, ఉభయరాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందంలోని నిబంధనలు అనుసరించడానికి సమావేశంలో నిర్ణయించినట్టు పి టి ఐ వార్త.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ నేడు ఇక్కడకు వచ్చారు ఆయన రేపు సాయంత్రం తిరిగి వెడతారు.

ఈ నెల 29 న లండన్‌కు టి.టి.కె రాక

లండన్ మే 26 (రాయిటర్)

భారత రక్షణ సమన్వయశాఖామంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ఈ నెల 29వ తేదీ ఇక్కడికి చేరుకుంటారని ఇండియన్ హైకమిషనర్ కార్యాలయం నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ కృష్ణమాచారి బ్రిటిష్ ప్రభుత్వంలోని పలు శాఖల అధికారులతో చర్చలు జరిపేది వివరాలింకా తెలియలేదని అధికార ప్రతినిధి వివరించారు.

ఇండియా బ్రిటన్ మండలిలోచేసిన ప్రసంగం సహాయం పరిమితి ఆయుధాల రకాల గురించి శ్రీ టి టి కె బ్రిటిష్ రక్షణశాఖ అధికారులతో చర్చలు జరుపుతారని భావించడం జరుగుతున్నది

మతతత్వం, ప్రతిపక్షాలు ఏకం కావడం ఓటమికి కారణాలు-శ్రీ షా వ్యాఖ్య

ఇండోర్, మే 26 (పి.టి.ఐ)

శ్రీ కె బి కృపలానీ "మతతత్వాన్ని" అనుసరించడం ప్రతిపక్షాలన్నీ ఆయనకు మద్దతునివ్వడం అజమోహా ఎన్నికలలో శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ ఓటమికి కారణాలని ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. షా నేడిక్కడ ప్రకటించారు.

పి యస్ పి జనసంఘం వంటి ప్రతిపక్ష పార్టీలు సంఘటితంగా శ్రీ కృపలానీని సమర్థించడం శ్రీ హఫీజ్ పోటి చేయాలనే నిర్ణయం తుదిక్షణాలలో జరగడం అజమోహాలో తమ పార్టీ ఓటమికి కారణమని ఆయన కాంగ్రెస్ కార్యకర్త సమావేశంలో వివరించారు. ఇంతకు పూర్వం ఎన్నికలలో పార్టీకి లభించిన ఓట్ల శాతం ఈ సారి తగ్గలేదని ఆయన వివరించారు.

కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవడం అవసరమని రామన్న జనరల్ ఎన్నికలకై ఇప్పటి నుండే ఈ కృషి ప్రారంభించాలని శ్రీ షా అన్నారు.

మధ్య ప్రదేశ్ సంస్థితివర్గ విస్తరణ రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా జరిగినట్టు ఆయన పేర్కొన్నారు.

నిర్బంధ పొదుపు పథకం:

1500 పైబడిన రాబడిపల వర్గాలకు జూలై 1 నుండి అమలు

న్యూఢిల్లీ, మే 26 (పి.టి.ఐ)

సాలీనా పదిహేను వందల రూపాయలు లేక అంతకు పెగా, అమ్మకం పన్ను పదింపు పరిమితి లోపుగా ఆదాయం చెందే వేతనాలు పొందే ఉద్యోగస్థులకు ఆదాయం పన్ను చెల్లించే వారికి నిర్బంధం చేయబడిన పొదుపు పథకం 1968 జూలై 1 న దీ నుండి అమలుకు రాగలదని నేడు అధికారికంగా ప్రకటించారు.

ఆదాయం పన్ను చెల్లించే ఉద్యోగస్థుల నిర్బంధ డిపాజిట్టు యజమానులు లెక్కకట్టి వారి వేతనాలనుండి మినహాయించి ఈ పద్దుకింద జమకట్టు సక్కర లేదు పటా పదిహేను వందలు అంతకు పైగా అమ్మకం పన్ను పరిమితికి లోపుగా ఆదాయంపొందే ఉద్యోగస్థుల వేతనాలనుండి మాత్రం యజమానులు వేతనాలు చెల్లించే టప్పుడే తీసివేయాలని ఏకతకం స్పష్టీకరిస్తుంది. యజమానులు డిపాజిట్లను స్వీకరించే ప్రధాన కార్యాలయంలోనైనా ఈ మొత్తాలను జమకట్టి ప్రతి ఉద్యోగి పేర పాసుబుక్‌లో ఎప్పటికప్పుడు ఎంట్రీలు చేయుచూ ఉండాలని కూడా నిబంధనలో స్పష్టీకరించారు.

భూమిశిస్తు చెల్లించే వారికి సంబంధించి నిర్బంధరీతి పొదుపు పథకం వివరాలు తరువాత తెలియజేస్తారు

నెహ్రూ శాస్త్రులతో శ్రీ వినోదానంద ఝా సంభాషణలు

న్యూఢిల్లీ, మే 26 (పి. టి. ఐ)

బిహార్ ముఖ్యమంత్రి పండిత వినోదానంద ఝా నేడు సాయంత్రం ప్రధాని నెహ్రూతో అరగంట సేపు సంభాషణలు జరిపారు. ప్రధాని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెస్ అధ్యక్షు శ్రీ నంజప్పయను కూడా కలుసు కొన్నారు.

ముఖ్యమంత్రి ప్రాంతీయ సమతా జరిగినా పరిహార్థు మహాసభలను ప్రధాని హోమ్ మంత్రి ఇరువురూ ప్రశంసించినట్టు తెలుసున్నది.

పరిహార్థు జిల్లాలైన పంపారవ ముజఫర్ పూర్ దర్భాంగా జిల్లాల నర్ పంచాయతీ గ్రామ ముఖ్యులు నిర్వహించిన అధికార ప్రముఖులు పథకాలు దీపావళి ముఖ్యమంత్రి జరిపారు. ఈ లాంటి వాటిలో మొదటిది నిరసనలు ఈ నెల 11న జరిగింది. రెండవ మహాసభ బిరోపూర్‌లో జరిగింది ఈ లాంటి మహాసభలు త్వరలో పరిహార్థు నియోజకవర్గాలలో వివిధ ప్రాంతాలలో జరగనున్నట్టు శ్రీ ఝా ప్రకటించారు.

పూనా కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రభుత్వంపై విమర్శ

పూనా మే 26 (పి టి)

నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పలువురు వక్తలు ప్రభుత్వ చక్కెర విధానాన్ని తీవ్రంగా విమర్శించారు పూనా డి సి సి ఈ సభను ఏర్పాటు చేసింది. జిల్లాపరిషత్ అధ్యక్షులు పెద్దుగుదలను అధ్యక్షుడుగా ప్రభుత్వం విధానాలపై సమావేశంలో ప్రసంగించిన వారు విమర్శించారు.

నెహ్రూ శాస్త్రులతో శ్రీ వినోదానంద ఝా సంభాషణలు

న్యూఢిల్లీ, మే 26 (పి. టి. ఐ)

బిహార్ ముఖ్యమంత్రి పండిత వినోదానంద ఝా నేడు సాయంత్రం ప్రధాని నెహ్రూతో అరగంట సేపు సంభాషణలు జరిపారు. ప్రధాని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెస్ అధ్యక్షు శ్రీ నంజప్పయను కూడా కలుసు కొన్నారు.

ముఖ్యమంత్రి ప్రాంతీయ సమతా జరిగినా పరిహార్థు మహాసభలను ప్రధాని హోమ్ మంత్రి ఇరువురూ ప్రశంసించినట్టు తెలుసున్నది.

పరిహార్థు జిల్లాలైన పంపారవ ముజఫర్ పూర్ దర్భాంగా జిల్లాల నర్ పంచాయతీ గ్రామ ముఖ్యులు నిర్వహించిన అధికార ప్రముఖులు పథకాలు దీపావళి ముఖ్యమంత్రి జరిపారు. ఈ లాంటి వాటిలో మొదటిది నిరసనలు ఈ నెల 11న జరిగింది. రెండవ మహాసభ బిరోపూర్‌లో జరిగింది ఈ లాంటి మహాసభలు త్వరలో పరిహార్థు నియోజకవర్గాలలో వివిధ ప్రాంతాలలో జరగనున్నట్టు శ్రీ ఝా ప్రకటించారు.

వెర్వోర్డ్, సాలాజార్‌లకు వ్యతిరేకంగా అఖిలాఫ్రికా సంఘటిత పోరాటానికినాంది

అడ్డిస్ అబాబా మే 26

ఆఫ్రికా ఖండంలోని ప్రాంతీయ పరాలను రద్దుచేస్తూ ఆఫ్రికా రాజ్యాల అధినేతల శిఖరాగ్రం మహాసభ నేడు ఒక ప్రకటన చేసింది. శిఖరాగ్ర మహాసభ ముగింపు సమయంలో ఈ ప్రకటన చేశారు

పోర్చుగీసు ఆధీనంలోని ఆఫ్రికా రాజ్యాల సమైక్యతకు పాటుపడుతూ ఇది మార్గం కాగలదని పరిశీలకులు భావిస్తున్నారు

సమైక్యతా తీర్మానము కొత్త ఛార్టరును రూపొందించడానికి, స్వేచ్ఛ రాజ్యాల మధ్య సాంఘిక సాంస్కృతిక ఆర్థిక పథకాలను పటిష్టం చేయడం వంటి సిద్ధాంతాలతో ఒకరితోఒకరు పాగ్యుచాలకు దిగకుండా నివారించే నిమిత్తం ఈ విషయాన్ని చర్చ అని పరిశీలకులు భావిస్తున్నారు

జాంబియ ప్రధాని కౌండా తన దేశం సంపీడిత ప్రకటించక పోవడంలో జాతీయ సంస్థ కంటే ఆధిక్యమైన ఆఫ్రికా రాజ్యాల సంఘమే యోచించాలని ఏప్రిల్ నెలలో వాదించినదాని ఫలితమే ఈ ప్రకటన

ఒకరితోఒకరు పాగ్యుచాలకు దిగకుండా నివారించే నిమిత్తం ఈ విషయాన్ని శిఖరాగ్ర మహాసభ పక్కకు పెట్టి వేసింది

ఘనా ప్రధానమంత్రి స్వతంత్ర కెంచిన పరంతప కు విజయం పెట్టించినదని వాదించగా కొన్ని ఛార్టరు తమకు నిజమని మరచినవని ఘనాను అలవరచిన వారు వాదిస్తున్నారు.

ఆఫ్రికాదు సంఘటనలు అప్పటికి స్వాతంత్ర్య యోధులకు తొడ్పాటు నందచేసే విషయంలో మాత్రం సభ్యులు యావత్కృషి కృషి నిర్ణయం ప్రకటించడంవల్ల ఈ విషయంలో శిఖరాగ్ర మహాసభ విజయం సాధించినదని పరిశీలకులు భావిస్తున్నారు.

రాయిటర్ పరిశీలకుడు ఇలా వ్రాస్తున్నారు.

రక్షణాధికారాలు పోర్చుగల్ రాజ్యాలపై సంపూర్ణ అఖిల ఆఫ్రికా పోరు సాగించేటు కనిపిస్తున్నది

మనోవియా కాసావుబు రాజ్యాల వాయువులు కేంద్రాలను ఏర్పాటు చేయడం ఆఫ్రికా సమైక్యతా పథకాన్ని ఛార్టరును ఆమోదించడం తెలియజేస్తుంది

పోర్చుగీసువారు గనులపై ఇప్పటికే ఈ శిఖరాగ్ర సభ ఆమోదించిన తీర్మానాలను

(మిగతా 6వ పేజీలో)

సంఘటిత పోరాటానికినాంది

అడ్డిస్ అబాబా శిఖరాగ్ర మహాసభ సాధించిన మహత్తర ఫలితం

కమ్యూనిస్ట్ చైనా దాడి ప్రతిఘటనకు భూటాన్ సన్నాహాలు

భారత రాజకీయాధికారి శ్రీ బహదూర్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 26 (పి టి ఐ)

ఆగ్నేయాసియా రాజ్యాలతో భారత సంబంధాలను ముఖ్యంగా ఇటీవల చైనా దురాక్రమణ అనంతరం పరిస్థితిని సమీక్షించే నిమిత్తం ఆ దేశాలలోని ఇండియా దౌత్యాధికారుల రేపు ఇక్కడ సమావేశం కానున్నారు

విదేశాంగ శాఖ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. ఇతర ప్రాంతాలలోని ముఖ్యంగా గత సంవత్సరంలో స్వేచ్ఛ రాజ్యాలుస్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికాలోని భారత రాయబారుల సమావేశం కూడా దాని తరువాత జరగవచ్చని భావిస్తున్నారు.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది. ప్రధాని ఇతర కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనరని కూడా అవగాహనలున్నాయి.

నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నగరానికి రాక

హైదరాబాద్ మే 26 (ఎ యస్. యస్)

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఆయన నతిమణి. కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల ఉపమంత్రి శ్రీ ఎ వి. అంగేకర్ నేడిక్కడికి చేరుకున్నారు

వారు రాజభవనంలో బస చేస్తారు.

(మిగతా 6వ పేజీలో)

గోవాకు ప్రత్యేకత ఉన్నదనడం సరికాదు

ప్రధాని ప్రకటనపై శ్రీ గాడ్గిల్ వ్యాఖ్య

పూనా మే 26 (పి.టి.ఐ.)

గోవాకు ఏదో ప్రత్యేకత ఉన్నదనడం సరికాదని అటువంటిదేమీ దానికి లేదని పంజాబ్ మాజీ గవర్నరు మరాఠీ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు శ్రీయస్ వి గాడ్గిల్ నిన్న ఇక్కడ అన్నారు

గోవాకు ప్రత్యేకత ఉన్నదనీ ఆ ప్రాంత భవితవ్యాన్ని నిర్ణయించడంలో ఆ ప్రాంత ప్రజల అభిమానాలను గౌరవించాలని ప్రధాని తమ గోవా పర్యటనలో ప్రకటించారు.

ఈ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ గాడ్గిల్ ఇలా అన్నారు. "గోవాకు ఏదో ప్రత్యేకత ఉన్నదని పోర్చుగీసు సామ్రాజ్య వాదులు వాదించారు.

ప్రముఖ చరిత్ర పరిశీలకుడు ప్రధాని నెహ్రూదీనిని ఆమోదించడం విచారించ దగ్గ విషయం"

మహారాష్ట్రలో గోవా విలీనీకరణ జరగాలని పునరుద్ఘాటిస్తూ ఈ విషయంలో గోవా ప్రజల అభిమానాన్ని తెలుసుకోవడమే ఉత్తమమైన మార్గమని ఆయన సూచించారు.

గోవాను మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరుతూ గత డిసెంబరులో గోవా సాహిత్య సమ్మేళన సభ దేవిన తీర్మానం గోవా ప్రజల అభిమానాన్ని తెలుసుకొని చేసినదేనని శ్రీ గాడ్గిల్ అన్నారు.

ప్రాథమిక పాఠశాలలలో మరాఠీ భాషే విద్యార్థులు ఎక్కువ మంది అభ్యర్థిస్తున్నారని అక్కడి ప్రజలు మరాఠీభాష కోసమున్న దనడానికి ఇది తార్కాణమనీ ఆయన అన్నారు.

మరాఠీ మాండలికమే కొంకణి అనీ దానిలో కూడా మరి పద్నాలుగు రకాలు ఉన్నాయనీ ఆయన అన్నారు.

"గోవాలోని కొన్ని ప్రాంతాలలో కన్నడం మాట్లాడి తీరాలి అంతవరకూ ఎవరూ అనలేదు కన్నడం మాట్లాడే వారున్నారనే విషయాన్ని ప్రధాని నెహ్రూ మాత్రమే తెలుసుకొన్నట్టు కనిపిస్తున్నది" అని శ్రీ గాడ్గిల్ అన్నారు

కోయలీ చమురు శుద్ధి కర్మాగారానికి రష్యా సహాయం

న్యూఢిల్లీ, మే 26

గుజరాత్‌లో సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మించబడనున్న కోయలీ మరియు శుద్ధి కర్మాగారానికి యీనెల్ల ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంఖుస్థాపన చేశారు. ఇది కూడా జాతీయ మూడో పంచవర్ష ప్రణాళికా వృద్ధిలో మరొక మైలురాయి

ఇది ప్రభుత్వ రంగంలో మూడవ మరొక శుద్ధి కర్మాగారం. మొదటిది గౌహతీలో రు పీసియమ్ సహాయంతో నిర్మించబడినది పని చేస్తూంది. అది పాలుకు 75 000 టన్నుల మాత్రమే శుద్ధి చేయ గలదు. రెండవది బీహార్‌లో బ్రిటిష్ సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మించబడుతుంది. దీని కెపాసిటీ 20 000 టన్నులు పదిలక్షల కెపాసిటీగల దానిని మొదటి కాలంలో యీ సంవత్సరాది పని ప్రారంభిస్తుంది. మూడవ ది కోయలీ కర్మాగారంకూడా మొదట్లో 20లక్షల కెపాసిటీతో డిజైన్ చేయబడిందిగాని భారత ప్రభుత్వ కోరిక మనుసరించి సోవియట్ ప్రభుత్వం దానిని 30లక్షల టన్నుల కెపాసిటీని పుంజేటట్టు చేయడానికి అంగీకరించింది. ఐదేళ్ల కర్మాగారపు కెపాసిటిని 80 లక్షల టన్నులకు పెంచడానికి కూడా పెంచి తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలానికి యీ మూడింటిమొత్తం కెపాసిటీని 7 800 000 టన్నులు చేయాలని భారత ప్రభుత్వం ప్లాన్ వేసింది ఇందుకు సోవియట్ సహాయం చాలా దోహదం చేస్తుంది

కోయలీ కర్మాగారానికి శంకుస్థాపన చేస్తూ ప్రధాని నెహ్రూ సోవియట్ సహాయానికి హార్దికంగా సోవియట్ దేశంతో మైత్రీ పవిత్రాలాలు భారత సోవియట్ దేశాలకే కాకుండా ప్రపంచ శాంతి పరిరక్షణకు కూడా అత్యంత ముఖ్యమని వొక్కి చెప్పారు

పంచాంగం

సోమవారం

27-5-1963

శ్రీ శోభకృత్ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ పంచమి రాత్రి 9-55 వరకు పుష్యమి తెల్లవారుజామున 5-33 వరకు వజ్రయోగము 1-30 మొదలు 8-12 వరకు.

వ్యాపారస్తులకు :- వెలితి బంగారాలు తేజి ప్రతి నూలు తేజి. మాసె దినుసులు తేజి. పొగాకు సమపు తేజి.

రైతులకు :- నూతన ప్రోరకములకు కొత్తలకు ఎరువులు తోలుటకు, ఫల పుష్పములు సేకరించుటకు అనుకూలము

మంచి చెడలు :- పరియాణాలకు, గవర్నమెంటు అధికారులకు ఉద్యోగ పయత్నాలకు వ్యాపార వృద్ధికి కాంట్రాక్టులు సంపాదించుకొనుటకు విద్యావ్యాసంగాలకు. సంఘ కార్యాలకు అనుకూలము

అదృష్ట సంఖ్యలు :- 6-9-7

ప్రపంచ చదరంగం పోటీలలో విజేత

పెట్రోస్యాన్ పరిచయం

టిగ్రాను పెట్రోస్యాను మిహాయిల్ బోట్విన్నిక్‌తో ఆడిన 24 వ పందెంలో 11వ ఎత్తులో డ్రా చేసి 1963 సంవత్సరానికి ప్రపంచచదరంగ క్రీడా విజేత అయారు. మాస్కోలో మార్చి 23న మొదలైన చదరంగ క్రీడాపందాలలో యీ యువ సోవియట్ చదరంగ క్రీడావేత్త 5 ఆటలు గెలిచారు. రెండు ఓడిపోయారు. 15ఆటలు డ్రా చేశారు.

క్రీడావేత్త పెట్రోస్యాను 1929లో తిబిలిసీలో జన్మించారు. 1947లో ఆయనకు మాస్టర్ బిరుదు లభించింది 1949 లో తొలిసారిగా ఆయన సోవియట్ చాంపియన్ షిప్ పందెములో పాల్గొన్నారు 1951లో మూడో దేశీయ విజేతఅయారు తరువాత ఆయన అనేకపందేలలో పాల్గొన్నారు ఆయన అన్నిపందేలలోనూ ఆత్మవిశ్వాసంతో ఆడి విజయాలు పొందుచుకుంటూ వచ్చేరు. చివరకి కురశాలాలో సవాలు చేసిన ఆటగాళ్లతో ఆడి గెలిచారు అందువల్ల ప్రపంచవిజేత అనే బిరుదు పొందడానికి బోట్విన్నిక్‌తో ఆడే అవకాశమిస్తూ బడింగాయనకు

చదరంగక్రీడలో పెట్రోస్యాను అత్యంత ప్రతిభావంతుడు ఆయన పావులను తోడించి నడపడంలో ఎప్పుడూ పొరపాటుపుండదు ఆయన ఆతిత్వరగా ఎత్తులను అంచనావేసి, పరిణామసాధనాలను అక్రమించుకొని తన విజయానికి అనగారాలు ఏర్పడే విధంగా ఆటను నడిపిస్తారు.

విఫల యత్నాలలో ఐదుగురు సోవియట్ రోదసీ యాత్రికుల మృతి

న్యూయార్క్ "జర్నల్ అమెరికన్" కథనం

న్యూయార్క్ మే 26 (ఎపి) సోవియట్ అంతరిక్ష ప్రయోగాలలో కనీసం ఐదుగురు రోదసీయాత్రికులు మరణించారని "జర్నల్ అమెరికన్" పేర్కొంటున్నది.

విఫలమైన ఈ యత్నాలను రహస్యపరిచేస్తూ ఉంచినటు అమెరికను పత్రికలు పేర్కొన్నవి

ముగ్గురు రోదసీయాత్రికుల అవశేషములూ వారి తాతాలుగా మధ్యలో అదృశ్యమాయని వారు మరణించారని నరో ప్రయత్నంలో మరి ఇద్దరు అందులో ఒకరు స్త్రీ కావచ్చు ఏమి నది స్పష్టత తెలియబడలేదని ఈ పత్రిక పేర్కొన్నది

సోవియట్ రోదసీయాత్రికులలో నలుగురు గగారిన్ ఉపయోగముదు జరిగిన యత్నాలలో మరణించినటు కూడా ఈ పత్రిక పేర్కొన్నది

వ్యోమయాన వైఫల్యాలను మరుగుపరిచిన సోవియట్ రోదసీ యాత్రికులలో ముగురి పేర్లను కూడా ఈ పత్రిక పేర్కొన్నది సెప్టెంబరు 1962 ఫిబ్రవరిలో రోదసిలోకి వెళ్ళి 28 గంటలపాటు పనిగ్నల్ పంపుచూ వెళ్లారని రోదసిలోకి వెళ్ళి 8 గంటలపాటు పెటర్ డోబ్రోవల్స్కీ జాడ తెలియకుండా పోయాడని 1961 లో జరిగిన ప్రయోగంలో వాలెంటిన్ బోర్జోవ్ పిల్కి కొలది క్షణాలలో వాయేదీ తెలియకుండా పోయిందని ఈ పత్రిక పేర్కొన్నది

1961 మే 17న తీసిన ఒక రోదసి వౌకలో ఒక స్త్రీని ఒక పురుషుడిని ఉంచి రోదసిలోకి ప్రయోగించగా కొంత సేపటిలోనే వారి జాడ తెలియకుండా పోయిందని ఈ పత్రిక పేర్కొంటున్నది

చైనీస్ వస్తువిరేక ప్రదర్శనలు జరిపిన ముగ్గురి అరెస్టు

జకార్తా మే 26 (ఎపి)

ఇటీవలి చైనీస్ వస్తువిరేక ప్రదర్శనలకు కారకులని అనుమానించిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసారు.

రోదసిలోకి సూదుల ప్రయోగం

మానవయాత్రలకు అవరోధం

మాస్కో మే 24

"ప్రపంచమంతటా రేడియోకమ్యూనికేషన్ల కొత్తపద్ధతిని పరిశోధించడానికై" అమెరికా విమానదళ శాఖ అంతరిక్షంలోకి 40 కోట్ల పొడవు సూదులను పంపినదని వార్తా సంస్థలు వ్రాశాయి. ఈ సూదులను పరిశీలించవలసిన పనిమీద సోవియట్ పాంకేతిక విద్యా సంస్థకు చెందిన లింకన్ లేబొరేటరీకి అప్పగించబడింది ఈ సూదులు ఆకాశంలో 3500 కిలో మీటర్ల ఎత్తుకు పంపబడ్డాయని యీ లేబొరేటరీ తెలియజేసింది

కొన్ని నెల్లో యీ సూదులు రోదసిలో ఒక పన్నెండు వలయాలుగా ఏర్పడతాయి కొన్ని సంవత్సరాల క్రితం అమెరికను సైనికాధికారులు యీ "ప్రయోగాన్ని" మొదట మాచించారు.

దీనికి అమెరికను వెస్టు ఫోర్ పాయకు అని పేరుపెట్టేరు. కాని నిజానికి దానికి శాస్త్ర విజ్ఞాన పరిశోధనతో ఎలాంటి సంబంధమూ లేదు, రోదసిని యిటువంటి వాటితో కలుషితం చేయడంవల్ల దాని లక్షణాలు మారుతాయన్నది అందరికి తెలిసినదే దీనివల్ల రేడియో ఖగోళ శాస్త్రవేత్తలపనికి చాలా అవరోధ మేర్పడుతుంది ఎందుకంటే రోదసిలోంచి వచ్చే రేడియో సంకేతాలకు భంగం కలుగుతుంది

ముమ్ముందు అమెరికన్లు ఇంకా ఎక్కువ సూదులు సంపాదించుకుంటున్నారు అది రోదసి యాత్రలకు ప్రతిబంధకమవుతుంది

ఇదంతా శాస్త్రవేత్తల నిరసనకు గురి అయింది. అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తల సంఘం, యిటీవల బెర్కలీలో (కాలిఫోర్నియా అమెరికా) జరిగిన సమావేశాలలో దీనికి ఆక్షేపణ తెలియజేసింది. ఈ సూదులు ఖగోళ విజ్ఞానపరిశోధనలకు అవరోధంకాగలదని అమెరికను శాస్త్రవేత్తలు కూడా ప్రకటించారు.

ప్రసిద్ధ రేడియో ఖగోళ శాస్త్రవేత్త, బ్రిటిష్ జోడ్రిల్ బ్యాంకు సంతర్పేధశాల డైరెక్టరు అయిన ఆచార్య లోవెల్ యిదివరకు కొంతకాలం అమెరికా పాల్గొంచిన ఇలాంటి విజ్ఞాన ప్రతికూల ప్రయోగాన్ని ఖండించారు. అది "తుమింద రాదనీ" నొక్కి చెప్పారు ఇప్పుడు యీ ప్రయోగం, ప్రపంచ ఖగోళ విజ్ఞాన నిపుణుల అభిప్రాయానికి వ్యతిరేకంగా సాగుతున్నందు వల్ల యీ సూదులు వైజ్ఞానిక పరిశోధనలకు భంగ కరమవుతాయి గాబట్ట ఆయన దీనిని తీవ్రంగా ఖండించారు.

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ఖగోళశాస్త్ర ఆచార్యులు ఫ్రెడ్ హాయిల్ యీ ప్రయోగం వ్యాయవిరుద్ధమైనదని చెబుతూ అమెరికా భూమిచుట్టూ సూదుల వలయాన్ని బిగించి తన సైనిక కార్యక్రమాన్ని అమలు జరపడానికి ఖగోళ శాస్త్రవేత్తలను ముసుగుగా ఉపయోగించుకుంటున్నదని తెలియ జేశారు

ప్రసిద్ధ సోవియట్ శాస్త్రవేత్త వుల్కోవ్ నక్షత్ర వేదశాల డైరెక్టరూ అయిన అలెగ్సాండరే మిఖైలోవ్ ఒక పత్రికా ప్రకటనచేస్తూ అమెరికను పాలకవర్గాన్ని యీ చర్య అంతర్జాతీయ కలుషితంచేసి రోదసి పరిశోధనలకు తీవ్రమైన ప్రతిబంధకాలు కలుగచేయందనే ఆందోళనతో సోవియట్ శాస్త్రవేత్తలు యీ చర్యను గరిహస్తున్నారని తెలియ చేశారు.

రోదసిని యిటువంటి పదార్థాలతో కలుషితం చేయరాదు ఖగోళ విజ్ఞాన రేడియో ఖగోళ పరిజ్ఞాన పరిశోధనలకూ, మున్ముందు మానవుని అంతరిక్షయాత్రలకూ ఎలాంటి అవరోధాలూ లేకుండా రోదసిని నిర్మలంగా పుంచాలి

అస్సాంలో మరి రెండువేల మంది పాకిస్తానీల అక్రమ ప్రవేశం

షిల్లాంగ్ మే 26 (పి. టి. ఐ.)

పాకిస్తాన్ ముస్లిమ్‌లు మరి రెండువేలమంది ధరాంగ్ జిల్లాలో నిచార్ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించినటు పోలీసులు కనుగొన్నారు తాము భారతీయులమేనని నిరూపించుకోవడానికి కూడా వీరు సిద్ధమయినటు అధికారికంగా తెలుస్తున్నది.

బ్రహ్మపుత్రా నదిగుండా కొత్తగా మారాన తూర్పు పాకిస్తాన్ నుండి వీరు వచ్చి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు

ఈ జిల్లాలోని మరొక ప్రాంతంలో గత జనరల్ ఎన్నికలలో 800 మంది నిరాశ్రయులే ఓటర్లు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య వేలకు పెరిగినటు పోలీసుల దర్యాప్తు వల్ల వెల్లడయింది.

నిరంతరం కొత్తగా వచ్చిన నిర్వాసితులేనని పోలీసులు అనుమానిస్తున్నారు దర్యాప్తుకూడా జరుగుతున్నది.

ఇరాక్ కుట్రకు కాసిమ్ అనుయాయుల మద్దతు

60 మంది అధికారులు 120 మంది పౌరుల అరెస్టు

కైరో, మే 26 (ఎ. ఎఫ్ పి)

ఇరాక్ ప్రభుత్వాన్ని కులదోయడానికి నూతన ప్రధాని కరీమ్‌కాసిమ్ అనుయాయులు చేసిన కుట్ర బయటపడిన దని కైరో రేడియో నిన్న ప్రకటించింది త్వరలోనే పరిణామ విచారణ జరుపుతారని కూడా ఈ రేడియో ప్రకటించింది

ఇరాక్‌కు సిరియా అండదండలు

అభివృద్ధి నిరోధకశక్తుల కుట్రను అణచివేసే నిమిత్తం ఇరాక్‌కు తోడ్పడానికి సిరియా సైన్యాలు సిద్ధంగా ఉన్నాయని అల్జీరియా ఇరాక్ అధికారులకు తెలిపినటు బాగ్దాద్ రేడియో ప్రకటించింది

నిరంకుశ కాసిమ్ అనుయాయుల కుట్రను ఇరాక్ అణచివేసినదనికూడా ఈ రేడియో ప్రకటించింది.

ఇరాక్‌లో అరెస్టులు

60మంది అధికారులను 120 మంది పౌరులనూ ఇరాక్ ప్రభుత్వం అరెస్టు చేసినట్టు మధ్య ప్రాచ్యవార్తా సంస్థ గవర్నరాత్రి కైరోలో ప్రకటించింది

అస్సోసియేటెడ్ ప్రెస్ కైరోలో కల్నల్ వోబుల్ కరీమ్ ఫరహాన్ వైమానిక దళ మేజర్ అరిఫ్ అబ్దుల్ రజాక్ కూడా ఉన్నారు కొద్ది రోజులక్రితమే వీరు తమ పదవులకు రాజీనామాసమర్పించారు.

సుప్రీం విజయవంతమైతే మా తన ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గాను కొంత మంది సభ్యుల జాబితాను వీరు తయారు చేసారని. అది కూడా చేతికి చిక్కినట్టు పోలీసులు తెలిపారు

కుట్ర పన్నిన వారిపైవిచారణ జరిపే నిమిత్తం "ప్రత్యేక కోర్టు" ఏర్పాటు చేయడానికి ఇరాక్ ప్రధాని ఉత్తర్వు చేసినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించింది

కాంగ్రెస్ ఓటమికి మతావేశమే కారణం

అమ్రోహా, ఫర్రుఖాబాద్ ఫలితాలపై యు.పి. ముఖ్యమంత్రి వ్యాఖ్య

లక్నో, మే 26 పి టి ఐ.

ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో ఉత్తర ప్రదేశ్ లో మటుకు జనసంఘం పూర్తిగా తుడుచుకు పోయినదేనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు

జనసంఘానికి పెట్టని కోటగా ఉన్న జౌన్పూర్ నియోజకవర్గంలోనే కాంగ్రెస్ జనసంఘాన్ని ఓడించినదని శ్రీ గుప్తా అన్నారు.

అమ్రోహా ఫర్రుఖాబాద్ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పరాజయాలను గూర్చి ప్రస్తావించగా అక్కడ కాంగ్రెస్ ఓటమి దురదృష్టకరమైనదని అక్కడ జనులోని నిర్ధిగా హిందువులలో మతావేశం విజృంభించిందని శ్రీ గుప్తా అన్నారు. అమ్రోహా నియోజక వర్గంలో కొంత మంది వోటరు వోటు వేయనీయకుండా నిరోధించారని తనకు కొంత మంది చెప్పారని కూడా యు పి ముఖ్యమంత్రి అన్నారు.

గత జనరల్ ఎన్నికలలో కూడా ఈ పద్ధతులు అనుసరించడం జరిగిందని కూడా ఆయన అన్నారు

ఇలాంటి అవాంఛనీయ పద్ధతుల అవలంబించిన వారిపై ప్రభుత్వం చర్య తీసుకోకపోతే కాంగ్రెస్ పరాజయం "మాకు ఫిర్యాదు ఎవరూ చేయలేదు" అని ఆయన విలేకరులకు చెప్పారు

ఇక ఫర్రుఖాబాద్ నియోజకవర్గాన్ని గురించి చెబుతూ అక్కడ కాంగ్రెస్ సంస్థ అంత పటిష్టంగా లేదన్నారు. ఈ పార్టీ మేనేజరీ నియోజకవర్గంలోని ఆయిదు అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్‌కు మూడుమాత్రమే ఉన్నాయని కూడా ఆయన అన్నారు.

"నెహ్రూ ఓటమి కాదు"

ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి నెహ్రూ విధానాల ఓటమి కాదా అని ప్రశ్నించగా అన్ని నియోజక వర్గాలలోను నెహ్రూ విధానాలను పరాజయం చేయడం జరిగింది. వారి అన్ని నియోజక వర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారా? అని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

తులసి మొక్కలో క్షయ వ్యాధి నిరోధకశక్తి

న్యూఢిల్లీ మే 26 (పి. టి. ఐ)

తులసి మొక్కలో క్షయ వ్యాధి నిరోధక శక్తి ఉన్నదని పల్లకాయ్ పరేల్ చస్ ఇన్‌స్టిట్యూట్ జరిపిన పరిశీలనలో తెలింది

హిందువులు తులసి మొక్కను పూజిస్తారనే విషయం పాఠకులకు విదితమే పెక్కు వ్యాధులచికిత్సకు ఈ మొక్క మంచి దగ్గరాలంగా భారతీయులు ఔషధంగా ఉపయోగిస్తున్నారు

తులసి మొక్కలోని సూక్ష్మ పదార్థం క్షయ వ్యాధి నిరోధానికి ఉపకరిస్తుందని ఈ ఇన్‌స్టిట్యూట్ జరిపిన పరిశీలనలో తెలింది

పెల్లుల్లిలో కూడా క్షయ వ్యాధి నిరోధక శక్తి కొంత వరకూ ఉన్నదని కూడా ఈ పరిశోధనలో వెల్లడయింది

సెంటినల్ ఎష్యూరెన్సు కంపెనీ రిజిస్ట్రేషన్ రద్దు

న్యూఢిల్లీ, మే 27 (పి టి ఐ)

బొంబాయిలోని సెంటినల్ ఎష్యూరెన్సు కంపెనీ సౌత్ ఇండియా ఇన్యూరెన్సు కంపెనీలో విలీనమైనదున రిజిస్ట్రేషను రద్దుచేసినట్టు అధికార ప్రకటన తెలుపుతున్నది.

10మంది పోర్చుగీస్ కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

లిస్బన్ మే 26 (రాయిటర్)

అజ్ఞాతవాసంలో ఉన్న 10 మంది సముఖ కమ్యూనిస్టుపార్టీ నాయకులను పోర్చుగీస్ పోలీసులు అరెస్టుచేసినట్టు నిన్నరాత్రి ఇక్కడ అధికార ప్రకటన తెలుపడింది.

పార్టీ కార్యకలాపాలను వలసలలోని ప్రజా పోరాటాలతో పార్టీ సంబంధాలను తెలిపే పెక్కు పత్రాలు కూడా పట్టుబడినాయట ఈ పత్రాలవల్ల పార్టీకి సహాయంచేస్తూ వచ్చిన ప్రముఖ్యాధికారి ఒకరిని, మరికొందరిని అరెస్టుచేసినదం జరిపినట్టుకూడా అధికార ప్రకటన పేర్కొంటున్నది.

ఊరిపిరి తిత్తులలో కాన్సర్ వ్యాధి

దేశంలో ఎక్కువవుతున్నటు వల్లభాయ్ చస్ట్ ఇన్‌స్టిట్యూట్ పరిశీలనలో వెల్లడి

న్యూఢిల్లి 26 (పి టి ఐ)

ఊపిరితిత్తులలో కాన్సర్ ఎక్కువగా వస్తున్నట్టు వల్లభాయ్‌పటేల్ చస్ట్ ఇనిస్టిట్యూట్ జరిపిన పరిశీలనలో వెల్లడయింది.

దేశంలో ఈవ్యాధి ఎక్కువవుతున్న నలభై సంవత్సరాల వయస్సుపై బడిన పురుషులలోనే ఇది ఎక్కువగా కనిపిస్తుందింగా 195 -60 మధ్యకాలంలో ఈ వ్యాధిసోకిన సంఘటనలపై పరిశీలనజరిపారు.

దక్షిణాఫ్రికాతో దౌత్య వాణిజ్య సంబంధాలు త్రెంచివేసుకోవాలి

సమితి సభ్యరాజ్యాలకు అంతర్జాతీయ కార్మిక సంఘ కాన్ఫెడరేషన్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి మే 26 (రాయిటరు)

సమితి సభ్య దేశాలన్నీ దక్షిణాఫ్రికాతో దౌత్య వాణిజ్య సంబంధాలను తెంచి వేసుకోవాలని అంతర్జాతీయ కార్మిక సంఘాల కాన్ఫెడరేషన్ నిన్న విజ్ఞప్తి చేసింది

జాతి వివక్షతా విధానంపై సమితి ప్రత్యేక సంఘానికి సమర్పించినమెమొరాండంలో దక్షిణాఫ్రికా శీఘ్రగతిన పోలీసు రాజ్యంగా మారుతున్నదని కాన్ఫెడరేషన్ అభివర్ణించింది.

దక్షిణాఫ్రికా ఇటీవలచేపినశాసనాల వల్ల మరింత ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నదని కాన్ఫెడరేషన్ తన నివేదికలో పేర్కొన్నది

కాన్ఫెడరేషన్ పరిశీలకుడు శ్రీ ఇర్విన్ గ్రౌస్ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ వ్రాసిన లేఖలో ఈ మెమొరాండంను జతపరచారు. ఆ లేఖలో శ్రీ గ్రౌస్ ఇలా పేర్కొన్నారు:

పరిహాసరాని నిరంకుశ పాలనను తుదముటించడానికి ఆఫ్రికా స్వేచ్ఛా స్వాతంత్ర్య నాయకులు కృతనిశ్చయులై ఉన్నారనడం నిస్సందేహం.

"అదువల్ల తీవ్ర సంఘర్షణలు సంభవించి ఆపై ఖండవ్యాప్తంగా పోరు ప్రజ్వలించకముందే తగుచర్య గైకొనవలసిన బాధ్యత సమితిదే."

భారతదేశంలో సమాజ వికాస కృషి

నాముందు రెండు నివేదికలున్నాయి. వీనిలో ఒకటి మన దేశంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలకి సంబంధించినది. రెండవది వైద్యాలో వ్యవసాయోత్పత్తుల గురించినది ఈ నివేదికలు శ్రద్ధగా చదవగా రెండంశాలు బాగు స్పష్టంగా గోచరించాయి. ఉభయ దేశాలలోనూ ఎదుర్కొనవలసి వచ్చే సమస్యలలో గల సామ్యం మొదటిది ఇక రెండవది ఈ సమస్యా పరిష్కారానికి ఉభయులూ అనుసరించే మైత్రితో కనిపించే వైరుధ్యం వ్యవసాయోత్పత్తులను అధికంచేసే ప్రణాళికల పనితీరు సమాజాలను వృద్ధిచేయడంలో ఈ ఉభయదేశాలలోనూ ఎవరు ఎక్కువగా సఫలీకృతులయ్యారో కనుమరుగే చేయాయా? ఈ లక్ష్యసాధనను ఉభయదేశాలూ అనుసరించిన విధానాలు పరిశీలిస్తే ఈప్రశ్నకు సమాధానం వేరే చెప్పనక్కరలేదు ముందుగా మనం అనుసరించే పద్ధతి పరిశీలిద్దాం. మన దేశంలో సమాజాభివృద్ధి ప్రణాళికలను 1953 వ సంవత్సరంలో ఆరంభించాం ఈ ప్రణాళికలలోని ప్రధానాంశాలు అందరికీ తెలిసినవే. గ్రామాలకి రోడ్లు వేయడమూ ఎరువులూ మేలిరకం విత్తనాలు పప్పులు చేయడం కంపోస్టు గోతులు త్రవ్వడం మొక్కలుపాతడం, మేలిజాతి పశుసంపద వృద్ధిచేసేందుకై కీలక గ్రామాలు ఏర్పాటు చేయడం. గ్రామీణ జీవనంలోని విధ రంగాలలోనూ పనిచేసే సంస్థలు వెలకొల్పడం - గ్రామాలలో పాఠశాలలు వెలకొల్పి, పారిశుద్ధ్య, పౌరకార్యాలు ఏర్పాటుచేసి రైతుల తగాదాలు పరిష్కరించడం వంటి గ్రామీణ వ్యవహారాలు చూసేందుకుగాను పంచాయితీలు పునరుద్ధరించడం మొదలైన గ్రామాభ్యుదయ కార్యక్రమాలు నిర్వర్తించేందుకు ఏర్పాటైనవే సమాజాభివృద్ధి ప్రణాళికలు.

ఈ కార్యక్రమం దేశం అంతటా అమలు జరుగుతోంది. ఎంత సంతోషదృష్టితో చూచేవారయినప్పటికీ ఈ పాఠకులవల్ల చెప్పకోదగ్గ ఫలితాలు సాధింపగలిగామన్న సంగతి కాదన లేరు. సమాజాభివృద్ధి ప్రణాళికలు ఆరంభించిన ఈ పదకొండేళ్లలోను అంతర్జాతీయ 50 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధికంటే ఎక్కువ ఫలితాలు సాధించగలిగామన్న సంగతి అందరూ ఒప్పుకుంటారు. ఐనప్పటికీ చాలామంది కొడిగా అభివృద్ధి జరగుతోందని తీవ్రంగా విమర్శించేవారు చాలామందే ఉన్నారు. కారిచిదంగా స్వేచ్ఛగా విమర్శించగలగటానికి రెండుకారణాలు వున్నాయి. ఒకటి, మనం సాధించిన ఫలితాలను గురించి ఎప్పుడూ అబద్ధాలు చెప్పి బ్రహ్మాండమయిన కృషి జరిగినట్టు గొరంతలు కొండంతలు చేయకపోవడం, రెండవది ఈ ప్రణాళికలను అమలుజరిపి బాధ్యత వహించేవారే తమ చర్యలను కప్పిపుచ్చుకొనడానికి ప్రయత్నించక పోవడం. ఇటువంటి విమర్శబట్టి సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్ కె. డే అనుసరించే వైఖరి ఎలా ఉంటుందంటే - మీరు చెప్పేది బాగా చెవుంది ఇప్పుడు మనం అనాకలపి పరిశీలనలు బాగుచేద్దాం" అనే ధోరణిలో మాట్లాడుతూ చెప్పడమే.

ఇహ వైపాలో పరిస్థితి పరిశీలిద్దాం. మన సమాజాభివృద్ధి ప్రణాళికల వంటి పాటిని వారు కమ్యూనల్ వే వేగంతో వ్యవహరిస్తారు. 1956 వ సంవత్సరం నవంబరులో "అహ్మండమైన ప్రచారంతో ఈ కమ్యూను ఆరంభించారు వైపా వారు కొన్ని నెలలలో 26 వేల కమ్యూన్లు ఏర్పాటయ్యాయి అన్ని లక్షిటవి సమిష్టిగా అనుభవించే అనంద నిలయాలుగా వీటిని అభివర్ణించారు వైపా ప్రచారకులు. ఆ వసంత త్వరం అయిపోకే ఈ ప్రయోగంవల్ల అహ్మండమైన విజయం పొందినట్టు ప్రకటించారు. వ్యవసాయోత్పత్తి ఎప్పుడు లేనంతగా ఎక్కువ అయినట్టు చెప్పబడింది కొత్తరకం వేద్య పదార్థాలు అనుసరించటంవల్ల క్రిందటి సంవత్సరం జరిగిన ఉత్పత్తి రెండు రెట్టు అంటే 37 1/2 కోట్ల టన్నుల మన సమాజాభివృద్ధి ప్రణాళికల వంటి పాటిని వారు కమ్యూన్లవే వేగంతో వ్యవహరిస్తారు. 1956 వ సంవత్సరం నవంబరులో "అహ్మండమైన ప్రచారంతో ఈ కమ్యూను ఆరంభించారు వైపా వారు కొన్ని నెలలలో 26 వేల కమ్యూన్లు ఏర్పాటయ్యాయి అన్ని లక్షిటవి సమిష్టిగా అనుభవించే అనంద నిలయాలుగా వీటిని అభివర్ణించారు వైపా ప్రచారకులు. ఆ వసంత త్వరం అయిపోకే ఈ ప్రయోగంవల్ల అహ్మండమైన విజయం పొందినట్టు ప్రకటించారు. వ్యవసాయోత్పత్తి ఎప్పుడు లేనంతగా ఎక్కువ అయినట్టు చెప్పబడింది కొత్తరకం వేద్య పదార్థాలు అనుసరించటంవల్ల క్రిందటి సంవత్సరం జరిగిన ఉత్పత్తి రెండు రెట్టు అంటే 37 1/2 కోట్ల టన్నుల

శ్రీ కుష్వంత్ సింగ్

ఆహార ధాన్యాలు పండించగలిగినట్టు పేకింగ్ రేడియో ప్రచారం చేసింది ఆ మరుసటి సంవత్సరం అంటే 1958 వ సంవత్సరం 62 1/2 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. వైపా వారు విజయగర్వంతో రహస్యాను కూడా ఆవిష్కరణ చేయడం ఆరంభించారు సహస్రాబ్ది వంపగానే "సరా" మేము ధాన్యపాయిక సుత్పత్తికి పదిలిపెడుతున్నాం. చూసుకోండి మా "తడాకా" అని డప్పులు కొట్టడం ఆరంభించారు వైపా ప్రచారకులు. ఆ దేవిధంగా దేశంలోని పేర్కొరు కొలుములలోనూ. విపరీతంగా యినుము ఉక్కూ తయారవుతోందని కూడా వారు ప్రచారం చేశారు. నిజానికి 1959-60 సంవత్సరాలలో ఎంత ఉత్పత్తి జరిగిందో ఎవరికి తెలియదు - వైపా ప్రభువులు ప్రకటనలు - తెలియడానికి కాని 1961 వ సంవత్సరంలో వైపా వారు పెట్టుబడి దారి దేశాల నుంచి 55 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకున్న సంగతి గమనిస్తే వైపా వారు వేసుకొన్న ప్రచారం ఎంతవరకూ యథార్థమో విదిత మౌతుంది. కేవలం ఆహార ధాన్యాలే కాదు. క్యూబా నుంచి 7లక్షల టన్నుల పంచదార తెప్పించుకున్నారు. మిగతా దేశాలనుంచి విద్ధ టన్నుల పాలపొడి గూడా దిగుమతి చేసుకున్నారు. వీటన్నిటికి వైపా ప్రభుత్వం 54కోట్ల డాలర్లు వెచ్చించవలసి వచ్చిందంటే వ్యావసాయిక సుత్పత్తికి ల మహత్యం ఏమిటో తేటతెల్లమవుతుంది ఒకవైపు విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటూ ప్రజలను వస్త్రాలు మొక్కలూ అడవిధాన్యమూ తినవలసిందిగా పిలుపునిచ్చారు. ఒకప్పుడు వైపా వారి ధాన్యపు గిడంగిగా భాసించిన "సెమిపాన్" రాష్ట్రంలో ప్

సమితి స్థాయిలో గ్రంథాలయోద్యమ సంఘాల స్థాపన

కరీంనగర్ జిల్లా శాఖ తీర్మానం

కరీంనగర్, మే 26

రాష్ట్ర గ్రంథాలయ సంఘ కరీంనగర్ జిల్లాశాఖ సర్వసభ్యసమావేశం ఈ నెల 22 వ తేదీన ఇక్కడ జరిగింది. జిల్లా శాఖాధ్యక్షులు శ్రీ వి వెంకటరామారావు దీనికి అధ్యక్షతన వహించారు. సుమారు 80 మంది సంఘ సభ్యులు సమావేశానికి హాజరైనారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సంచాలక కార్యదర్శి శ్రీ ఎదిరె వెన్నకేశవులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఆయన ప్రారంభిస్తూ రాష్ట్ర సంఘం చేసిన సేవను, తత్ఫలితంగా జరుగుతున్న సంఘ స్వరూపాలను గూర్చి వివరిస్తూ జిల్లాలో ఈ ఉద్యమాన్ని గ్రామగ్రామాన ప్రచారం చేసి కేంద్రాన్ని జిల్లాశాఖను ఆర్థికంగా పటిష్టం చేయాలని కోరారు. శ్రీ జి వెంకటరామారావు (సమావేశ అధ్యక్షులు) మాట్లాడుతూ గత పాలుగు సంవత్సరాల నుండి జిల్లాశాఖ చేసిన కార్యకలాపాలను వివరిస్తూ జిల్లాసంఘం ద్వారా అధికసంఖ్యలో సభ్యులను చేర్చి స్థానికోత్సవములు విజయవంతంగా జరిగేట్లు కార్యకర్తలందరూ తోడ్పడాలన్నారు.

ఈ దిగువ తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

1. గత సర్వ సభ్య సమావేశము నుండి నేటివరకు మృతిచెందిన ప్రముఖ రాజకీయ వేత్తలు, సాహితీ వేత్తలు, స్వాతంత్ర్య కార్యకర్తలైన శాలెందర్ప్రసాద్ కాటూరి వెంకటేశ్వరరావు, గోపీచంద్, గద్దె లింగయ్య శ్రీ రాహుల్ సంకృత్యాయనే, ముల్లంపల్లి పోచయ్య కర్మ మొదలగు వారికి శ్రద్ధాంజలి సమర్పించారు.

2. గ్రంథాలయములో, సంచాయతీలు, సాహిత్య సంస్థలన్నీ గ్రంథాలయ సర్వస్వమును తెప్పించి సంఘ సభ్యత్వమును విరివిగ చేర్పించి సంచాయతీ సమితి స్థాయిలో సంఘాలేర్పరచి పౌర గ్రంథాలయములు జాతి చరిత్రను సంస్కృతి గ్రంథాలయోద్యమ చరిత్రను ప్రచురించుటలో తోడ్పడాలని ప్రతి గ్రంథాలయము తమ సంస్థ జాతీయోత్సవంతోపాటు కేంద్రసంఘ వజ్రోత్సవమును జరుపాలని గ్రంథాలయ విశ్వాసులను కోరుతూ తీర్మానించారు.

3. జిల్లా సంఘజీవన నిధానానికి ఉచితంగా స్థల మివ్వాలని కరీంనగర పురపాలక సంఘాన్ని కోరుతూ తీర్మానించారు

4. పౌర గ్రంథాలయాలను రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు కలుగుతున్న చిక్కులు తొలగినే జాప్యం జరుగకుండ చేయుటకు రిజిస్ట్రార్ సొసైటీలను కోరుతూ తీర్మానించారు.

5. రాష్ట్ర పౌర గ్రంథాలయ డైరెక్టర్ పౌర గ్రంథాలయములకు సహాయములో ఆర్థిక సహాయం చేస్తున్నందుకు ధన్యవాదములు తెలుపుతూ ఇకముందు ఉదారంగా తోడ్పడుటకు ఇప్పుడున్న కఠిన నిబంధనలను సవరించటం అవసరమని ఈ సమావేశము అభిప్రాయం వ్యక్తపరచింది

మరికొన్ని ముఖ్య తీర్మానములు చేసిన తరువాత కార్యనిర్వాహక సమితిలోని కొన్ని స్థానములకు నూతన సభ్యుల ఎన్నిక జరిగింది ఎదిరె వెన్నకేశవులు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

అధ్యక్షులు శ్రీ వి వెంకటరామారావు ఉపాధ్యక్షులు శ్రీ కె. దామోదర్ రావు (కరీంనగరం) కార్యదర్శి శ్రీ పై. రాంచందర్ రావు సహాయ కార్యదర్శి శ్రీ దీకొండ జగన్నాథం శ్రీ యం. వి. నర్సింహారెడ్డి కార్యవర్గ సభ్యులు:- శ్రీయుతులు పురాణం రామచంద్రం. వి రామచంద్రారెడ్డి యం. మనోహర్ రెడ్డి, పి హన్మంతరావు వి సీతారాం వాయుడు డి శంకరయ్య కె. దామోదర్ రావు (గుండి) వి. కొండలరావు శ్రీ జగన్నాథం కార్యాలయ కార్యదర్శిగా యుండి పని చేయుటకు అంగీకరించిరి.

కార్యకర్తల శిక్షణ శిబిరం

కరీంనగరం జిల్లాలో కల లైబ్రరీ అధారిటీ జిల్లా గ్రంథాలయ సంఘ ఆధ్వర్యమున గ్రంథాలయ కార్యకర్తల శిక్షణ శిబిరం ఈ నెల 20 వ తేదీన ప్రారంభించి ఈ నెల 22 వ తేదితో ముగించి సుమారు 30 మంది కార్యకర్తలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ వి. వెంకటరామారావు ఈ శిబిరాన్ని ప్రారంభిస్తూ గ్రంథాలయాలు వ్యవస్థ నిర్వహణపై ఉపన్యసించారు. పౌర గ్రంథాలయాలను ఉత్తమ గ్రంథాలయములుగా రూపొందించడానికి కార్యకర్తల నిరంతర కృషి నీతాగ్రత, శ్రద్ధా శక్తులు నీతి నీజాయితీలతో గూడిన కర్తవ్యశిక్షణ సేవా పరాయణత్వము జ్ఞాన ప్రపంచ జ్ఞానయోగ్యతలు జారి అవర్జ తీసవం అవసరమని వారు స్వీకరించారు. కేవలం ప్రభుత్వ సహాయంపై ఆధారపడక ప్రజాశక్తిని మేల్కొలిపి జారి సహకారంతో గ్రంథాలయాలు నిర్వహించాలని కోరారు

కేంద్ర గ్రంథాలయాధికారి శ్రీ కె దామోదర్ రావు మాట్లాడుతూ అకౌంట్స్, రికార్డులు వగైరా గ్రంథాలయ రికార్డులు గ్రంథాలయ నిర్వాహకులు ఎలా ఉంచాలనే విషయంపై శిక్షణ నిచ్చారు ముఖ్యంగా గ్రంథ సూచి. ప్రజలతో గ్రంథ భాండాగారాలకు ఉండవలసిన సంబంధము గూర్చి వివరించారు. గ్రంథాలయ సేవకులు రాజకీయాలకు దూరంగ ఉండి ఒకరితో ఒకరు అన్యోన్యముగ ఒక కుటుంబములవలె మెలగాలని అన్నారు

21 వ తేదీనాడు ప్రత్యేక ఆహ్వానంపై అధ్యాపకులుగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సంచాలక కార్యదర్శి శ్రీ ఎదిరె వెన్నకేశవులు మాట్లాడుతూ 50 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ చరిత్రను వివరించారు గ్రంథాలయ ఉద్యమముకై ఆమహాసంస్థ చేసిన కృషిని దాని మహాదాశయములను విశదీకరించారు లోకల్ లైబ్రరీ అథారిటీలు చేటి పౌరగ్రంథాలయములు వాని కర్తవ్య నిర్వహణలోగల లోటుపాటులను తొలగించుటకు క్రమముగ కడువరకు సేవ అవశ్యకతను లైబ్రేరియనులు గుర్తించవలసినదిగ సూచనలిచ్చారు. గ్రంథపాలకుల పత్ర సమర్పణను అనుసరించి వారి ప్రత్యేకశ్రద్ధ సమర్పణ త్యాగశీలములను సమసరించి పాఠకులపై గ్రంథాలయముల ప్రభావము హెచ్చగలదని అన్నారు.

22వ తేదీన శ్రీ సి. అవధాని రామకృష్ణరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం గ్రంథాలయ కార్యకర్తలు ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించుటలో నిస్వార్థముగ చేసిన కృషిని వివరిస్తూ చేటి కార్యకర్తలు వారి అడుగుజాడలలో నడువాలన్నారు

శ్రీ వి. ముకుందారెడ్డి (మద్దులాపురం పంచాయితీ సమితి అధ్యక్షులు) మాట్లాడుతూ చేటి యువకులు ఇతర చెడు వ్యసనములతో వ్యర్థం కాకుండా చేయక విజ్ఞాన సాధనములైన గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు.

శ్రీ మాధవ రెడ్డి (యిల మద్దులాపురం పంచాయితీ సమితి) గ్రంథాలయముల ద్వారా గ్రామస్థులకు వ్యవసాయ విజ్ఞానం అందజేయాలన్నారు

శ్రీ వి వెంకటరామారావు మాట్లాడుతూ దేశరక్షణ కృషిలో ప్రజలు తోడ్పడునట్లు గ్రంథాలయములు ప్రచార కేంద్రములుగ పనిచేయాలన్నారు

శ్రీ చెన్న కేశవులు గ్రంథాలయ సేవా దృక్పథము అను విషయంపై సంభాషించారు.

శ్రీ భగవంతరావు ఎ. ఎల్. శ్రీ యస్. మల్లయ్య రావు మల్లాపూర్ (జగిత్యాల తాలూకా) శ్రీ సి హెచ్ రాజలింగం శ్రీ పై. రాంచందర్ రావు శ్రీ వెంకటయ్య శ్రీ రాంచందర్ రెడ్డి శ్రీ రాజిరెడ్డి మున్నగు వారు తమ్మలలో వాల్లోసు గ్రంథాలయ నిర్వహణలోని సాధక బాధకములను వివరిస్తూ తమ అనుభవములతో గూడిన అమూల్యమైన సూచనలిచ్చారు.

పాక్ పార్లమెంటు సమావేశంలో ఇండియా పైదుష్ప్రచారం

రావల్పిండి మే 26 (పి. టి ఐ.)

పాక్ వర్గాలో ఇండియా వ్యతిరేక ప్రచారం నిన్న ఇక్కడ ప్రారంభమైన పాకిస్తాను పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోకి సైతం ప్రవేశించింది సభలో ప్రతిపాదితమైన 10 వాయిదా తీర్మానాలలో ఇండియా పాక్ సంబంధాలకు అందులో రెండు కాశ్మీర్ సమస్యకు సంబంధించినవి

కాశ్మీర్ సమస్యపై ఇండో-పాకిస్తాను చర్చల వైఫల్యంవల్ల ఏర్పడిన పరిస్థితిపై రెండు అస్సామ్ త్రిపురల నుండి అక్రమంగా ప్రవేశించిన 3 వేల మంది పాకిస్తానీల బహిష్కరణ వల్ల ఏర్పడిన పరిస్థితిపై, ఒక వాయిదా తీర్మానాల ప్రతిపాదన జరిగింది

తూర్పు పాకిస్తాన్ గ్రామంలో పోలీసు కాల్పులు: ఇద్దరి మృతి

ఢాకా మే 26 (పి. టి ఐ)

గత గురువారంనాడు తెస్పూర్ గ్రామంలో దౌర్జన్య చర్యలకు పూనుకొన్న పరిజా సమూహంపై తూర్పు పాకిస్తాను రైఫిల్స్ దళం కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు. మరి పెక్కు మంది గాయపడారు.

లావోస్ వ్యవహారాలలో అమెరికా జోక్యం

ఈ నాడు లావోస్ పెద్ద పిట్టున అంతర్యుద్ధ ప్రమాదాన్ని అమెరికను జోక్యం కలిగించుకునే ప్రమాదాన్ని ఎదుర్కొంటూంది లావోస్‌లో తీవ్రమవుతున్న ఉద్రిక్త పరిస్థితి నంబంధించి యిటీవల. దౌత్య వర్గాల ద్వారా కొంత కృషి జరిగింది అమెరికన్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ అవెరెల్ హారిమన్ అధ్యక్షుడు కెన్నెడి వద్ద నుండి ప్రధాని కృష్ణమేనన్ కు ఒక సందేశం తీసుకుని వచ్చారు అంతకు ముందు బ్రిటిష్ రాయబారి సర్ హంఫ్రీ ట్రెవెల్యాన్ సోవియట్ విదేశాంగ శాఖ అధికారులతో చర్చలు జరిపారు.

గత ఏడాది లావోస్‌లో శాంతిని నెలకొల్పిన జనీవా సమావేశానికి బ్రిటనుతో పాటు సహ అధ్యక్షుడుగా వున్న సోవియట్ దేశం లావోస్‌లో పోరాటం ప్రారంభమైన తరవాత యీ ఘటనలగూర్చి చాలా వింతలు ప్రచురించాయి. గాని ఒక ముఖ్య విషయాన్ని మాత్రం ప్రచురించలేదు అమెరికా తన సేనల ఉపసంహరణతో లేదు జనీవా ఒడంబడికలను అతిక్రమించింది. అమెరికా తన సేనలను సహకారంలో ఉపసంహరించుకొని వుంటే తటస్థ వాదుల శిబిరంలో చీలిక వచ్చి వుండేదికాదు

లావోస్ నుండి ఏ దేశీ సేనలను సైనికోద్యోగులనూ ఉపసంహరించవలసి తలపెట్టిన గడువును- 1963 అక్టోబరు 7వ తేదీని. పాటించడానికి అమెరికా నిరాకరించింది ఈ ముఖ్యమైన నిబంధన పాటించబడలేదని అంతర్జాతీయ కంట్రోలు సంఘమే అన్నది. మిత్రమప్రభుత్వం మాచవై అంతర్జాతీయ సంఘం మరికొన్ని దర్యాప్తు జరిపి జనీవా సమావేశ నిబంధనలకు ఒక వివేదిక సమర్పించింది. అందులో కూడా పై నిబంధన అన్నివిధాలా పాటించ లేదని తెలియజేయబడింది. ఉదాహరణకు పాథెట్ లావో ప్రాంతంలో బాంగ్ కాంగ్ కోవూలో నిదేశ సైనికులు ఎక్కడా కనబడలేదు: కాని మిత్రవాద వర్గం పెత్తనం కిందవున్న పాథెట్ లావో లో అప్పుడే కొందరకొందరగా ఎత్తివేయబడిన బాంగ్ కై సైనికశిబిరం గురించి వాక్యం లభించింది

జనరల్ బాంగ్ లీ మిత్రవాదులకు జరిగే అమెరికను సహాయానికి వ్యతిరేకంగా నిలబడలేకపోయినందుకూ. తటస్థ వాదులను తమ వైపుకు త్రిప్పుకోవానికి మిత్రవాదులు చేసే ప్రయత్నాలను ఎదిరించనందుకూ తటస్థ వాదుల శిబిరంలో అసంతృప్తి చెలరేగినమాట వాస్తవమే అయితే అదివరకే, అమెరికను సైనికులు వైదొలగాలని కోరుతూ దేశమంతటా సభలూ సమావేశాలూ జరుగుతున్నాయి జనీవా ఒడంబడికలు జరిగినప్పుడు మిత్రవాద పక్షపు సైన్యంలో 1600 అమెరికను సైనికసలహాదారులూ ప్రవీణులూ వుండేవారు: సుమారు 3000 థాయ్ సైనికులూ కొన్ని వందల మంది ఫిలిపైనో. దక్షిణ విగత్ నామీస్ సైనికులూ కూడా వుండేవారు. వైగా, అమెరికను ఆయుధ సామగ్రి గల కొన్ని వేల మంది బాంగ్ కై సైనికులు కూడా దానికి చెల్చబడారు అమెరికన్ సైనికోద్యోగులలో అధిక సంఖ్యాకులు వైదొలగలేదు. హారు సివిలియను దుస్తులు ధరించి వుండ్రారంటే. పాథెట్ లావోవర్గాలవారి సమాచారం ప్రకారం అమెరికన్ సైనికప్రవీణులు, హారదుస్తులలో మిత్రవాద సేనలను తర్ఫీదు చేస్తున్నారని తెలుస్తూంది, ఇదంతా జనీవా ఒడంబడికను భగ్నం చేయడానికేనన్నది సుస్పష్టం

పూర్తివిధంగా భగ్నం చేయడలచుకోడానికి కారణమేమిటో తెలుసుకోవడం కష్టంకాదు లావోస్ గ్రామసీమలన్నీ రాజకీయంగానూ, సైనికంగానూ పాథెట్ లావో ఆజమాయిషీ కిందకు వచ్చాయి. లావోస్‌లో శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగినట్లయితే తటస్థ వాదులు గాని మిత్రవాదులుగాని అధికారంలోకి వచ్చేఆశ లేదనిఅందరికీ తెలుసును లావోస్‌లోనియో లావో హాన్యూత్ ఉక్కటి అధిక ప్రజా వరణగల రాజకీయపార్టీ అందుకని మిత్రవాదులూ వారి నూతన వలన ప్రభువులూ తమ బాధ్యతలను నిర్వర్తించ దానికి యిష్టపడడం లేదు తటస్థ విధానాన్ని అనుసరిస్తూ లావోస్ శాంతియుతంగా స్వతంత్రంగా వున్నట్లయితే తమ పలుకుబడి అంత మవుతుందని వారికి తెలుసును కాబట్టి జనీవా ఒడంబడికల లక్ష్యమైన యీ పరిణామాన్ని అరికట్టడానికి వారు ప్రయత్నిస్తున్నారు. దేశంలో యీ నాటి ఉద్రిక్త పరిస్థితికి యిదే మూల కారణం

ఇరాక్ ప్రభుత్వంపై కుట్ర వైఫల్యం

డెమాస్కస్, మే 26 (ఎ.పి.)

గత ఫిబ్రవరి నెల 8వ తేదీ నాటి విప్లవం నుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని కూలదోయడానికి జరిగిన కుట్ర బయటపడ్డట్టు నిన్న రాత్రి అధికార ప్రకటన వెలువడింది.

సనాలంలో ఈకుట్ర బయటపెట్టడం జరిగినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించింది కుట్రపన్నిన తిరుగుబాటు జరిగి ఉంటే దేశంలో రక్తపుటేరులు పారి ఉండేవని ఆ ప్రకటన పేర్కొంటున్నది.

ఫిబ్రవరి విప్లవంతో ఏవిధమైన సంబంధంలేని అరాజకవాద వర్గాలు అధికారాన్ని చేజిక్కించుకోవాలని యత్నించినట్టు జాతీయ విప్లవమండలి ఆరోపించింది

కుట్రదారులు ఇరాక్ పైన్యాలలో దీనికలు కల్పించాలని ప్రభుత్వ ప్రజల విశ్వాసాన్ని దిగజార్చేయాలనీ యత్నించినట్టు విప్లవమండలి ఆరోపించింది

కుట్రదారుల వెలువడ్డ వెంటనే ప్రభుత్వాన్ని బలపరుస్తూ బాగాద్‌లో వేలాది పౌరులు ప్రదర్శనలు జరిపినట్టు రేడియో ప్రసారంలో వివరించింది

మంత్రి చెన్నారెడ్డి పసపర్తి పర్యటన

పసపర్తి మే 26

ఇక్కడికి 80 మైళ్ళ దూరంలో గల రంగాపూర్ బ్రిడ్జిని గ్రామాభివృద్ధి మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఇటీవల సందర్శించారు కృష్ణానదిపై నిర్మిస్తున్న ఈ వంతెన పదిరోజులలో పూర్తి కానున్నది శ్రీమతిముదిరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టరు తదితర అధికారులు కూడ ఆయన వెంట వచ్చారు కృష్ణానదీ పరివాహక ప్రాంతాల డివ్యూటీ కలెక్టరు శ్రీ జి నారాయణరావు, ఎక్సిక్యూటివ్ ఇంజనీరు కృష్ణాబిల్డింగ్ శ్రీ ఎం జగన్నాథరెడ్డి పసపర్తి సమితి అధ్యక్షులు శ్రీ వి వెంకటలింగం తహసీల్దారు పసపర్తి శ్రీ వి. రాంచంద్రారెడ్డి అధ్యక్షులు పసపర్తి వారికి స్వాగత మిచ్చారు డాక్టర్ చెన్నారెడ్డి తదితర జిల్లా మరియు తాలూకాధికారులు మొట్ట మొదట పారిగా కష్టానది నూతన వంతెన ప్రదేశ తమ కారులను ఆపాలకు నడిపించారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుఅబ్రిడ్జి ఇంకా పరీక్ష చేసి, దాని పటిష్టాన్ని కూడా పరీక్షించవలసివున్నట్లు తెలియజేశారు. వచ్చే మార్చాంతరం నుండి ఈ వంతెనపై రాకపోకలు జరుగుతాయి

జూలై 12 వ తేదివాడు శ్రీనీలం సంజీవరెడ్డి దీనికి ప్రారంభోత్సవం చేయనున్నట్టు ఈ వంతెన నిర్మాణము 1959 వ సంవత్సరంలో ప్రారంభించారు దీనిపొడవు 3088 అడుగులు 50 అడుగుల ఎత్తు 50 అడుగుల వైశాల్యము పూర్తి నిర్మాణమునకు 39 లక్షల రూపాయలు ఖర్చు అయినది ఈ వంతెన పూర్తి కావడంతో హైదరాబాదుమండి కర్నూలు, తెగుళూరు పట్టణములకు ప్రయాణ సౌకర్యములు సులభమని అధికారులు తెలిపారు. చాదావు ఒక రోజు వసూలు (మోటారుబండ్లు) ఈ వంతెనపై ప్రయాణించగలవని అంచనా వేశారు

అడ్డాకుల పేసిక్ ప్రాథమిక శిక్షణాలయము వి. ఎల్. టి. క్యాంపు ప్రారంభోత్సవం

కృష్ణానది వంతెన సందర్శనానంతరము ఆబాటి మధ్యాహ్నమే డాక్టర్ చెన్నారెడ్డి అడ్డాకుల పంచాయతీ సమితివారి ఆధ్వర్యాన ప్రజల సహకారంతో నిర్మితమైన జూనియర్ బేసిక్ విద్యాలయ నూతన భవనానికి వి ఎల్. టి క్యాంపుకు ప్రారంభోత్సవముచేసారు ఈ కార్యక్రమమునకు శ్రీ కె. రాంచందర్రెడ్డి జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ అధ్యక్షత వహించారు శ్రీ వి. వెంకటరెడ్డి అడ్డాకుల సమితి అధ్యక్షులు మంత్రివర్యులు అధ్యాపించారు. శ్రీ వి. రాంచంద్రారెడ్డి ఈ సందర్భమును పురస్కరించుకొని పంచాయతీరాజ్య వ్యవస్థ గ్రామసభల సహకారము గ్రామ రక్షణ అశములపై మాట్లాడారు శ్రీ యుతులు కె. కె. రెడ్డి పగూరి చిన్నప్ప మాట్లాడారు.

పెబ్బేరు ప్రజారోగ్య కేంద్రానికి శంకుస్థాపన

ఆవాటి సాయంకాలమే డాక్టర్ చెన్నారెడ్డి ప్రాథమిక ప్రజారోగ్య కేంద్రానికి శంకుస్థాపనజరిపారు తదుపరి పరిశీలించి ఎద్దుల బండిపై అరణకరించి వేదిక వద్ద మంత్రివర్యులనుండి, మేక జాలాలతో ఊరేగింపు సభావేదికవద్దకు తీసుకువచ్చారు సభకు శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రజాపరిషత్ అధ్యక్షత వహించారు. యం. జగన్నాథరెడ్డి పసర్తి సమితి అధ్యక్షులు ఈ సందర్భమున మాట్లాడుతూ పసపర్తి సమితి నుండి దేశరక్షణ నిధికై ముందు రు. 64లక్షలు ఇచ్చామని మరి ఇప్పుడు రు.80.61రక్షణనిధికై సమర్పించామన్నారు మనిచెప్పిమంత్రిగారికి అమితానందం కలిగింది. ప్రజారోగ్య కేంద్రానికి శ్రీమతి కుముదిని చేసి రు. 1600లు విరాళం ఇచ్చారు తరువాత శ్రీ వి. రాజచంద్రారెడ్డి గ్రామరక్షణ గ్రామప్రమాదకరాల విషయమై మాట్లాడారు శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో పంచాయతీల పాత్ర బాధ్యతల గురించి చెప్పారు. ప్రజారోగ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలలో వాయకులు, తాము తెలు వాయకత్వానికి కేవలము పాటుపడు తగదని ప్రజలలో ఒకనిగా భావించుకొని వారికి అనుకూల వాతావరణము కల్పించి పేదరికము అవారోగ్యము విద్య మున్నగు వాటినుండి ప్రజలను విముక్తి చేయడమే ప్రథమ కర్తవ్యమన్నారు.

పెబ్బేరు గ్రామసంచాయితీ అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

అమెరికన్ మహిళల సంఘ సేవానురక్తి

శ్రీమతి రోడామిస్త్రీ పర్యటన

కాన్ఫాన్సిస్కో మే 26

"సంఘ సేవారంగంలో తమకృషి చూసుకొని అమెరికన్ మహిళలు గర్వపడతగినంత ఎంతో ఉన్నది" అనిఆంధ్ర రాష్ట్రసభ ప్రత్యుత్తరాలు శ్రీమతి రోడా మిస్త్రీ అన్నారు

భారతసంఘసేవా మహాసభ ఆంధ్రశాఖ ఉపాధ్యక్షురాలు కూడా అయిన శ్రీమతి మిస్త్రీ రెండువేలల అమెరికా పర్యటన ముగియవస్తున్నది. అమెరికా విదేశాంగ శాఖవారి సాంస్కృతిక వినిమయ కార్యక్రమానికింద ఈమె పర్యటన జరుగుతున్నది. గురువారంనాడు బయలుదేరి ఈమె హనలూలూ వెళ్లుతున్నది

సంఘసేవారంగంలో అమెరికన్ మహిళలు "వారికి వారెంతటి వారికదీ తరతరాలనుంచి వస్తున్న అనుభవం వారికదీ సహజ అభిరుచిలాగా కనబడుతుంది నూ దేశమహిళలుకూడా ఇదేవిధంగా అన్ కల్పించుకొంటే ఎంతో బాగుండును" అన్నదామె

ఇండియాలో సంఘసేవ అవేదికొత్త వ్యావకమని అమెరికాలో సంఘసేవకుల పట్ల హెచ్చు గౌరవంచూపుతూనే ఆమె అన్నది "ఇప్పటికి, కేవలం లో దేశంలోకూడా సంఘసేవకులకు ఇంతగౌరవత్తి లభిస్తుంది" అన్నదామె "మీ పద్ధతులన్నీకూడా అద్భుతంగాఉన్నవి చూస్తుంటే అమాయకులుతున్నారమోనిఅమెరికన్ సంఘసేవకులకు అసాధారణమైన అర్హతలు ఉన్నవి" అనిఅంటూ, అయితే తన అమెరికన్ పద్ధతులు ఇండియాలో పాధ్యం కావనీ, ఇనిచాల డబ్బుఖర్చుతో కూడినవని వాపటం ఇందుకు కారణమని అన్నదామె

అమెరికన్ మహిళలు రాజకీయాలలోను ప్రభుత్వ వ్యవహారాలలోను పెద్ద భూమికలు నిర్వహించటంలేదని తన భావనానిఅంటూ, అమెరికన్ గృహిణులు లోకజ్ఞానం చూసేతనకు ఆశ్చర్యం వేసిందని తెలిపించామె. ఆధ్యక్షులలో సైతం విద్యావక్తి పెచ్చుగాఉన్నది" అన్నది శ్రీమతి మిస్త్రీ

జానుఇంగ్లీయాలో నిర్వహిస్తున్న సేవకార్యక్రమాలకు తనకు ఉపయోగపడగల మూడుఅనుభవాలను ఆమె ప్రత్యేకించిచెప్పింది 70శాఖీపోటలు నడుపుతున్న కాలిఫార్నియా రెస్టారెంట్ సంస్థ అనిటివారికి సమలుచూపే గుడ్విల్ సంస్థ ఇక్కడ వ్యాపార పాతరపుకులను జాగుచేసి మళ్ళీఅమ్ముకొంటు ఉత్తరకొరోలైలోని కృత్రిమ రబ్బరుఫ్యాక్టరీలలో జానుచూచినవే ఈ మూడు అనుభవాలు.

ఇండియా అమహిళలలోను పరిశ్రమలలోను స్త్రీలకు పనికలిగితే ఉదేశ్యంతో 18 తేనీటి దుకాణాలు నడుపుతున్న తమ సంస్థకు ఈ అనుభవాలు ఉపయోగమైనవని శ్రీమతి మిస్త్రీ అన్నది

గుడ్విల్ పరిశీలనకు "వారెంతో వచ్చింది" ఇటువంటిది ఇండియాలో పెడితే బాగుంటుంది అన్నదామె భారత సంఘసేవా సంఘంవారు ఫోమ్ రబ్బరు ఫ్యాక్టరిని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు ఈ దృష్ట్యా అమెరికన్ రబ్బరు ఫ్యాక్టరీ సందర్శనం ఆమెకు ఉపకారిఅయిది

అభివృద్ధి సాధనకు పన్నులు అనివార్యం

ప్రభుత్వ విధానాలకు శ్రీ మొరార్జీ దేశాయ్ సమర్థన

ముజఫ్ఫర్ పూరు మే 26 (పి టి ఐ)

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ ఉత్తర బీహారు వాణిజ్యమండలి సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ ప్రభుత్వ పన్నుల విధానాన్ని సమర్థించారు. సరిపోని అభివృద్ధి కార్యక్రమాలు సాగడానికి పన్నులు అవసరమని చెప్పారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిని గమనించి విదేశాలతో ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వస్తూంటే ప్రజల శ్రేయస్సుకోసం విధించిన పన్నులను ప్రజలే ప్రతిఘటించబూనడం శోచ్యంగా ఉందని శ్రీ మొరార్జీ అన్నారు.

సహకారాన్నికి విజ్ఞప్తి

పేదరికం నిరక్షరాస్యతను నిర్మూలించడానికి ప్రభుత్వంతో సహకరించాలని దేశ ప్రజలకాయన విజ్ఞప్తిచేసారు.

బంగారం కంట్రోల్ నిబంధనలను కూడా సమర్థిస్తూ దేశంలోకి అక్రమంగా బంగారం రవాణాను నిరోధించడానికి ఈ చర్య అవసరమైనదన్నారు.

ఇంకా దొంగబంగారం దేశంలోకి దిగుమతి సాగుతూనే ఉందన్న విమర్శను ఖండించారు. ఒకవేళ అది నిజమైతే స్వర్ణకారులు విద్యోగాన్నెదుర్కొంటున్నారని ఆరోపిస్తూ ఎందుకు అక్రందించాలాయన ప్రశ్నించారు

వ్యాపారులు అమ్మకం పన్ను తమ స్వంత లాభాల్లో నుండి ఇవ్వకున్నప్పటికి అమ్మకం పన్ను విధింపు పెన భారు పణుకొన్నవడం దేనికో అరంకావడం లేదన్నారు అమ్మకం పన్నును, ఎక్సైజ్ డ్యూటీ కింద మార్చాలని కొందరు సూచించారని అది ఆచరణ సాధ్యం కాదనిఅన్నారు

స్వర్ణకారులకు సహాయం

వ్యాపారం పెంచుకోడానికి స్వర్ణకారులకు సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కూడా శ్రీ మొరార్జీ దేశాయి తెలియజేశారు.

కేవలంవాదాలవల్ల ప్రజలజీవన స్థితిగతులు బాగుపడవని అందుకు కష్టపడి పనిచేయవలసి ఉంటుందని తన వెనుక బడినవానినన్నకోవటం విజ్ఞత అనిపించుకోదన్నారు.

నిర్బంధ పొదుపు పథకం పదుద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగిందని ప్రజలు విధిగా పొదుపు చేయాలని ఆయన అన్నారు.

పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం

భారీ పరిశ్రమలను చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి పరచాలని ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఇతోధికంగా సహాయం చేయగలదని ఆయనఅన్నారు.

సభాస్థలివద్ద స్వర్ణికారులు జరిపిన ప్రదర్శనాన్ని గూర్చి ప్రస్తావిస్తూ ఉద్యోగికులు చేయడంవల్ల వాళ్ళ స్థితి మెరుగు పడదన్నారు.

స్వర్ణకారులు వలజంధాలు పట్టుకొని ప్రదర్శన జరిపారు



వెజిటెబుల్ సోప్ వర్క్సు, క్యారికల్ పోస్టు బాక్సు నం, 3254, బొంబాయి-3
ఆల్. ఎస్. ఇ. వివరణ ప్రకారం తయారు చేయబడినది
Aiyars-VS. 256 TL

కావలెను

నెలకు 125 రూ నుండి 220 రూ. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లు గను, టెలిగ్రాఫిస్టులుగను, టైరీ లేఖకులుగను, ప్రిన్టలర్సుగను అసిస్టెంటు సేవకులుగను PUC S S L C HSC and Matric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను 50 N P ఎంబి. పంపిన పాస్పోర్టు ఎంపికబడును.

Principal
B T & T T Collage
6/17 line, Brodipet, Guntur-2.

వేలం నోటీసు

హాకింపేట విమానాశ్రయంలో గడ్డి కోసుకోడానికి, పశువులు మేపుకోడానికి హక్కులు.

సుమారు 2800 ఎకరాలుగల హాకింపేట విమానాశ్రయంలో పశువులను మేపుకోడానికి/గడ్డి కోసుకోడానికి 1968 జూలై 1 నుంచి 1969 మార్చి 31వ తేదీ వరకానికి హక్కులు 1968 జూన్ 12వ తేదీ బుధవారంనాడు ఉదయం 10-00 గంటలకు హాకింపేట ఎయిర్ ఫోర్సు హెడ్ క్వార్టర్సు వద్ద బహిరంగ వేలంలో విక్రయించబడును. వేలం షరతులు నిబంధనలు సినియర్ ఎడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హైదరాబాద్ లేక ఎడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ ఎయిర్ ఫోర్స్ హాకింపేట చిరునామాలనుంచి కార్యాలయాలు పనిచేసే సమయాలలో పొందవచ్చును

(సం, జి. సి. ఫ్రాన్సిస్
వింగ్ కమాండర్ కమాండింగ్
ఎయిర్ ఫోర్స్ స్టేషన్, హైదరాబాద్
తేది : 22-5-68

ప్రవేశపెట్టబడుచున

విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

శ్రీ వై. బి. చవాన్ సూచన

న్యూఢిల్లీ మే 26 (పి టి ఐ)

దేశరక్షణాసామర్థ్యతను గురించి పర్యవేక్షిస్తూ వ్యవహరిస్తున్న రక్షణాన్ని దృష్ట్యా మన యువకుల్ని వాయుకు బలంగా తయారు చేయటం అవసరమని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నిన్న ఇక్కడ ఎన్ సి సి. రాష్ట్ర ప్రతినిధుల వార్షికోత్సవ సమావేశాల ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. ఢిల్లీలో జరిగిన యీ సమావేశంలో అన్ని విశ్వవిద్యాలయాలలోని కాలేజీలలో నిర్బంధ సైనిక శిక్షణ పథకమును అమలు పరచటం గురించి ఎన్ సి సి కి సంబంధించిన యితర విషయాలను గురించి యీ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు

విశ్వవిద్యాలయాలు ఎన్.సి.సి శిక్షణమును నిర్బంధంగా అమలు పరుస్తున్నందుకు శ్రీ చవాన్ విశ్వ విద్యాలయాధికారులను అభినందించారు.

ఈ పథకం యొక్క విస్తృత దశలో ఎన్ సి.సి రెజిమెంటు మూడు సంవత్సరాల పర్యంతము విద్యార్థులకు యివ్వాలని రక్షణ మంత్రి అన్నారు.

అధ్యాపక సిబ్బంది తక్కువగా వుండటం వల్ల, మొదటి రెండు సంవత్సరాలలో మాత్రమే విద్యార్థులకు సైనిక శిక్షణ నిర్బంధంగా యివ్వటం తూంది మూడవసంవత్సరం విద్యార్థులకు సైనిక శిక్షణాన్ని ఐచ్ఛికంగా వుంచారు

సైనికశిక్షణ ఎట్లా విద్యార్థులలో వ్యక్తమౌతున్న ఉత్సాహాన్ని పురస్కరించుకొని అధ్యాపకులుగా సైనికశాఖ నుండి పదవీవిరమణ చేసినవారిని నియమిస్తున్నారు కాగా విద్యార్థుల మూడు సంవత్సరాల విద్యాశాలములోను ఎన్ సి సి నిర్బంధశాఖగా అమలు పరచవచ్చును

నిర్బంధక శిక్షణ లేని పరికరాల (రైఫిల్స్) కొరత విషయం ప్రస్తావిస్తూ ఎన్ సి సి శిక్షణ పొందుతున్న వారు శిక్షణశాలలో కొయ్యతుపాకులు వుపయోగించవచ్చునని రక్షణ మంత్రి అన్నారు

రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి వి లాల్, కావు జనరల్ కె ఎం కౌదరి వైస్ అడ్మిరల్ బి ఎస్ సోమన్ ప్రభృతులు రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులు ప్లానింగ్ కమీషన్ ప్రతినిధులు కేంద్ర విద్యాశాఖ ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు

పాకిస్తాన్ తృతీయ పంచవర్ష ప్రణాళిక

రాంపిండి మే 26 పి టి ఐ

1965 జూన్ నెలతో ప్రారంభమయ్యే పాకిస్తాను తృతీయప్రణాళిక క్రింద ఆ దేశం 4 5 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టవలసన్నదని అందలిపాకిస్తాను జాతీయ ఆర్థికమండలి నిర్ణయం మూలంగా నిన్న తెలిసింది

పైమండలి సమావేశానికి అధ్యక్షుడు అయూబ్ ఖాను అధ్యక్షతవహించారు

ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సయీదుహసను మూడవ ప్రణాళిక స్థూల రూపాన్ని వివరించారు.

ద్వితీయప్రణాళికలో పాకిస్తాను పెట్టు బడి సొమ్ము 3 800 కోట్ల రూపాయలు

మూడవప్రణాళికలో 2 850కోట్ల రూపాయలు తూర్పుపాకిస్తాను

పశ్చిమపాకిస్తాను మధ్యతరగంగలోను 1 80 కోట్ల రూపాయలు పశ్చిమపాకిస్తాను మరి 1 5 0కోట్ల రూపాయలు ప్రయివేటు రంగంలోను వినియోగిస్తారు,

వైద్యశాఖోద్యోగుల వేతనాభివృద్ధికి కమిటీని నియమించాలి

రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్ మే 26 (ఎ.ఎన్)

వైద్యశాఖలో పాంతికస్థాయి గల సిబ్బందికి న్యాయమును కలిగించటానికి మరియొక వేతనపుకమిటీని నియమించాలని 1968వ సంవత్సరంలో వెలువడిన వేతనపు కమిటీ సూచనలలోని అవకతవకలు పరిహరించాలని అశ్వద్ధామ్రు ఆంధ్ర ప్రదేశ్ వైద్యశాఖోద్యోగుల యూనియను రాష్ట్ర ప్రభుత్వానికి మరియు మెన విజ్ఞప్తిని పంపింది వైద్య ప్రజారోగ్య శాఖమంత్రి శ్రీ వెంకటరామప్రసాద్ నకు ఈ విజ్ఞప్తిని పంపారు.

విద్యార్హతలు శిక్షణలేని కారణంగా సీనియర్ ఉద్యోగులకు వేతనాభివృద్ధి అవకాశములు తొలగిపోవటంవల్ల వారు నిస్పృహకు గురియౌతున్నారని పై విజ్ఞప్తిలో తెలిపారు వైద్యశాఖలో పనిచేస్తున్న వారి అనుభవ విజ్ఞానమును సద్వినియోగపరచటానికి పదోన్నతులు ఇవ్వాలని యీ విజ్ఞప్తిలో సూచించారు.

రాష్ట్రంలో గోధుమ పైరు ఐదు శాతం తగ్గుదల

హైదరాబాదు మే 26 (ఎ.ఎన్ ఎస్)

ఆంధ్రప్రదేశ్‌లో 1968 డిసెంబర్ మాసాంతానికి గోధుమలు 43,900 ఎకరాలలో వండిస్తున్నట్లు అంచనా వేశారు, గత ఐదు సంవత్సరాలలోను 46 400 ఎకరాలలో గోధుమలు వండిస్తున్నారు. దీనివల్ల ఐదు శాతం గోధుమ పైరుల విస్తీర్ణంలో వగ్గిందని తేలుస్తుంది.

నిజామాబాదు మెదక్ జిల్లాలలో గోధుమలపంట వండించే భూమియింకా అధికం కావచ్చునని అంచనా వేశారు నల్గొండ జిల్లాలో గోధుమపంట వండించే భూమి క్రిందటి సంవత్సరపు ప్రమాణాలలోనే వుంటుందని రాష్ట్రంలోని యితర జిల్లాలలో కూడా గోధుమ ఉత్పత్తి తక్కువగా వుంటుందని తెలుస్తుంది

రాష్ట్రంలో గోధుమ పైరు పాడవడం వల్ల పశువుల కరవు ఏర్పడకపోవటం యీప్రాంతం గాలి వీచినట్లు చెబుతున్నారు

కన్నం వేస్తుండగా దొంగను పట్టుకున్న నెల్లిపాక గ్రామస్తులు

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం మే 26

ఇక్కడికి 9 మైళ్ళ దూరంలోవున్న నెల్లిపాక అనే గ్రామంలోని శ్రీ వినిపీయయ్య అనే అసామి యింటికన్నం వేసే ప్రయత్నంలో యున్న సమయంలో పేర్కొన్న దొంగ చింతల అప్పయ్యను ఆ గ్రామ ప్రజలు తరిమి పట్టుకొని భద్రాచల పోలీసు వారికి అప్పగించారు పాత్రక సబ్ జయిలులో అతనిని రిమాండులో ఉంచారు

ఈదొంగ మరి ఇద్దరి సహాయంతో నన్నం వేయ ప్రయత్నించినట్లుగా వారిని గుర్తుపడటంలో ఇద్దరు తప్పించుకొని పోయినట్లు చెబుతున్నారు

భద్రాచలం పోలీసులు పారిపోయిన వారికోసం యీప్రాంతం గాలిస్తున్నారు.

"కాంగ్రెస్ పలుకుబడి క్షీణించ లేదు"

దేశమంతటా జనరల్ ఎన్నికలు జరపాలన్న అభ్యర్థనపై శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వ్యాఖ్య

బొంబాయి మే 26 (పి. టి. ఐ)

ఇటీవల అస్సామ్, పంజాబ్ నియోజక వర్గాలలో కాంగ్రెస్‌కు కలిగిన పరాజయాలు లేదా రేపు రాజకోట్‌లో రానున్న ఫలితం కారణంగా దేశమంతటా ఎన్నికలు జరిపించవలసిన అవసరం ఏ మాత్రం లేదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

"జోట్ మండి ఢిల్లీకి వెళుతూ బొంబాయి కాంతా క్రుజ్ విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ దేశంలో జనరల్ ఎన్నికల తరవాత ముప్పై ఉప ఎన్నికలు జరిగాయని వాటిలో 28స్థానాలకు కాంగ్రెసు పోటీచేసి 26 స్థానాలు గెలుచుకున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

మూడు ఉప ఎన్నికలలో ఓడిపోయినంత మాత్రాన ప్రజలు కాంగ్రెస్ మూల విధానాలను తిరస్కరించారనడానికి ఆస్కారం లేదని కాబట్టి దేశమంతటా జనరల్ ఎన్నికలు జరపాలన్న అభ్యర్థన వ్యాయ సమంజసం కాదని ఆయన అన్నారు.

2500మంది ఎన్. సి. సి. అధికారుల ఆవశ్యకత

కేడెట్ శిక్షణాశిబిరంలో రక్షణకార్యదర్శి ప్రకటన

హైదరాబాదు మే 26 (ఎ ఎన్.ఎన్)

రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి వి ఆర్ రావు యిరవై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో వున్న రెండు ఎన్ సి సి. కేడెట్ శిక్షణ శిబిరాలు చూశారు వీటిలో ఒక శిబిరంలో ఎన్.సి.సి శిక్షణకు పూర్వదశలో శిక్షణ యిస్తారు. రెండవ శిబిరంలో కేడెట్ అండర్ ఆఫీసరు సార్జెంటు మేజర్ ఇన్‌స్ట్రక్టరు శిక్షణ పొందుతారు ఈ రెండు శిబిరాలలోను 197.23 అభ్యర్థులు ఉన్నారు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఆఫీసర్ల శిబిరంలో ఆంధ్ర మెసూరు రాష్ట్రాలనుండి ఎన్నుకోబడిన 19 మంది శిక్షణ పొందుతున్నారు ఈ శిబిరంలో శిక్షణ జూన్ 15వ తేదీ నాటికి పూర్తి అవుతుంది భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్ ఎం శ్రీ నివాసన్ సెకండ్ కేడెట్ కోర్ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ ప్రభృతులు యీ శిబిరానికి వచ్చారు

లెఫ్టినెంట్ కర్నల్ పి.వి. రాజగోపాల్ మేజర్ డి ఎన్ రావు యీ రెండు శిక్షణలు (క్యాంపులు) నిర్వహిస్తున్నారు

కాలేజి విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ అవసరం దేశంలోని క్లిష్టతర పరిస్థితులలో యువకులు విద్యార్థులు నిర్వహించవలసిన పాత్ర మిక్కిలి ప్రధానమైనది, విద్యార్థులకు శిక్షణ యివ్వటానికి మూడు మీ రెండు వేల అయిదువందల మంది ఎన్ సి సి. అధికారులు కావాలని ఆయన తెలిపారు

గోవాలో మద్యనిషేధం ప్రవేశపెట్టడం జరగదు

ప్రధాని ప్రకటన

పాణజీమ్ మే 26 పి టి ఐ)

అద్యతన భావిలో గోవాలో మద్య నిషేధం ప్రవేశ పెట్టడం జరుగదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు అయితే ముక్కుందు ఏం జరుగుతుందో చెప్పలేనని కూడా ఆయన అన్నారు

మద్యనిషేధం అమలు పరచే సమస్య ప్రభుత్వం విస్మరించనిది కాదని ప్రజల నిర్ణయానికే అనుమత్యము వదలివేయడం జరుగుతుందని ఆయన అన్నారు

ప్రధాని ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ మే 26 (పిటిఐ)

గోవాలో మూడు రోజుల పర్యటన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు

ప్రధాని నెహ్రూ హిమాలయ ప్రదర్శనం సందర్శన

బొంబాయి, మే 26 (పి టి ఐ)

హిమాలయాకు భారత ప్రజలకు వేలాది సంవత్సరాలుగా ఉంటూవస్తున్న అనుబంధాలను గూర్చి ప్రధాని నెహ్రూ నేడు తమ ప్రసంగ సందర్భంలో ప్రస్తావించారు.

మహారాష్ట్ర పౌర రక్షణ సమితి ఏర్పాటు చేసిన మన హిమాలయాలు అనే ప్రదర్శనను సందర్శించిన అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ ప్రజల జీవితాల్లో సాహిత్యంలో ఇంకా బహుముఖాలుగా హిమాలయాలు ఏకాలికి వెనుకబోలాలని విధంగా పాతుకొని పోయాయని ఆయన అన్నారు జేసే హిమగిరి స్వరూపాన్ని తెలియ జేసే విధి నమూనాను రక్షణ సమితి వారు తయారు చేసి పేరు పెట్టినందుకు తమ దేశపు ప్రజలకు స్వరూపాన్ని పరిచయం చేయడానికి ప్రయత్నించినందుకు ప్రధాని ప్రదర్శన వ్యవస్థాపకులను అభినందించారు

నమూనాలో గల లోపాలు

కొన్ని శిఖరాలు నమూనాలో స్కేలు కంటే ఎక్కువ ఎత్తుగా ఉన్నట్లు ప్రత్యేకత కోసం ఉద్దేశ పూర్వకంగా చూడడం జరిగిందని చెప్పగా మీరుచాలా అతిశయం చేసి చూపారని ప్రధాని అన్నారు

మహాలీవాల్ చేసిన సిమాకంటే రెండింతలు ఎత్తుగా ఉన్నటు చూపారని వారు వారికి మనాలి నుండి సుమారుగా 6 0 అడుగుల ఎత్తుఉందని సిమా 8 0 అడుగులుఎత్తు ఉందని ఆయన అన్నారు

గోవా మండి రాగానే ప్రధాని ఈ ప్రదర్శన స్థలానికి వెళ్ళారు "మనిషాలమైన ఈ మేదాన చుట్టూ నన్ను ప్రదక్షిణం చేయించినందుకు ప్రదర్శనవ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానని" ఆయన అనడంతో చెలాంతా గొల్లునవవ్వారు

కూతురు ఇందిరాగాంధీ మనుడు సంజీవ్ ప్రధాని వెంటఉన్నారు

ఇర్వాస్ ఫామ్కులు తయారుచేసే ఒక పారిశ్రామిక వేత్త జవామలలోని 50 ఫామ్కులు ప్రధానికిసమర్పించాడు

664 మంది చైనీస్ నిర్బంధితుల పంపివేత

మద్రాస్ మే 26 (పిటిఐ)

"ఘుహాంగుహా" నౌకలో 664 మంది నిర్బంధిత చైనా దేశీయులు నేడు మద్రాసు రేవునుండి బయలుదేరి స్వదేశానికి వెళ్ళారు. చైనా ప్రభుత్వం పంపిన యీ నౌక రేపటి ఉదయం హార్బర్ నుండి బయలు దేరుతుంది.

కిందటి అక్టోబరు మాసంలో ప్రారంభమైన చైనా ఇండియా పోరాటం భారత దేశం నుండి చైనాకు తరలి వెళ్ళిన రెండవ జట్టుయిది.

కొండుర్గ్ జాకులో శ్రీ చెన్నారెడ్డి

మహబూబ్‌నగర్ మే 26

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్య ప్రణాళికల శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీగులూరు, శ్రీదస్తగిర్ ఖురేషి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డితో కలిసి ఈనెల 22 వ తేదీన కొండుంబాకు సందర్శించారు

ఆయన అక్కడ సర్పంచ్‌ల సమావేశాన్ని చేసిన ప్రసంగంలో వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధి చేయవలసిన అవసరతను గురించి అభిభాషించారు.

గ్రామాలలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మంత్రి సర్పంచ్‌లతో చర్చలు పలిపారు.

తరువాత మంత్రి కొండగల్ చేరుకోగానే ఆయనకు అక్కడ ఘనంగా స్వాగతం ఇచ్చారు.

కొండగల్‌లో కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గిడంగికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు తరువాత ఒక బహిరంగ సమావేశం ఏర్పాటైంది,

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కె రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి గ్రామ పంచాయితీ ఒక్కొక్క గ్రామవాలంటీరు దళాన్ని నెలకొల్పిందనీ సాంఘిక శ్రేయస్సుకు గాను ప్రతి శాఖలోనూ పథకాలను నిరపరచటం అప్పుడే పూర్తియిందని తెలియపరిచారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో "సహకార సంఘాలు" చాలా ముందడుగు వేసిందని, వందలకొలది సహకార సంస్థలు దీనికింద పనిచేస్తున్నాయని శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

జిల్లా కలెక్టరుకూడా ప్రసంగించారు

సమావేశం మర్యాదకూడ పాటించం ప్రమాణం తీసుకొని శాసన సభలో సభ్యులుగా వుండే బిటిష్ రాజకీయపై పోరాటం జరిపారు ఆ ప్రభుత్వం పోయిన మనందరిపై ప్రమాణస్వీకారం సంగతి పట్టించుకోలేదు.

సాక్షులు కోర్టులో ప్రమాణంచేసిన తర్వాత నిజం చెప్పారా అన్నది పెద్ద సందేహమే. అందువల్ల ఎటి విషయాలలో మనం విద్యార్థులంగా ప్రజాభిప్రాయాలలో మార్పును సూచించాలి పాఠశాలలలో కొత్త రిపబ్లిక్ అధ్యక్షుడ పదవిని స్వీకరించడానికి అనుమతి కోరి దానికి అక్కడికి ప్రత్యేకంగా ప్రయాణమైనారు. భారతదేశంలో మనం అలాగే మన విద్యార్థులలో మన పిల్లలలో ఆ పద్ధతి వున్నదని ఆయన అన్నారు

ప్రధాని స్వీకారం సరిపోతుందా?

పూర్వపు శాసన సభలకు ఎన్నికైనప్పుడు సాక్షులపై సభ్యులందరూ బిటిషు రాజుకు విధేయులుగా వుంటామని ప్రమాణం స్వీకరించలేదా? అంత మాత్రాన స్వాతంత్ర్య పోరాటం జరపడానికి అది ప్రతిబంధకమైనదా?

వర్ శామ్యూల్ హోర్ ఇప్పుడు లార్డ్ టెంపుల్ వుడ్ రచించిన సైన్ ట్రుబుల్సు ఇయర్సు అన్న గ్రంథంలో మహాత్మగాంధి ఇరవఐదు చక్రత్రితో జరిపిన ఇంటర్వ్యూను వర్ణించారు బకింగ్ హామ్ ప్యాలెస్‌లో జరిగిన విందు సందర్భంలో గాంధీజీ సామ్రాజ్యంలో నమ్ము మాత్రం ఐక్యం కలిగించుకోవాలి అన్నారట సందమజాలు నేను మీ అతిథిగా వుండగా మీతో రాజకీయాలు చర్చిస్తానని ఆశించకండి అని గాంధీజీ సమాధానం చెప్పారట వాని మీద లార్డ్ టెంపుల్ వుడ్ వ్యాఖ్యానం ఏం జరుగుతున్నదో అని నేను చాలా ఆదుర్దా చెందాను. గాంధీజీ సమాధానం విన్నతర్వాత ప్రపంచంతో సంబంధం లేనట్లుగా ఉండే అటువంటి వ్యక్తులు ఎంతటి ప్రపంచజ్ఞానంతో వ్యవహరిస్తారా అరిశ్చర్యపోయాను

తొలి ప్రపంచ యుద్ధానంతరం జనవరి పాడెంబర్ జర్మనీ రిపబ్లిక్ అధ్యక్షుడు అయిన తర్వాత హాలెండులోని దూన్‌లో ప్రవాసంలో వున్న కైజర్‌ను కలుసుకొని ఆయనకు విధేయుడుగా వుంటానని ఖాగడ జారీ చేసి తిరిగి రిపబ్లిక్ పదవిని స్వీకరించడానికి అనుమతి కోరి దానికి అక్కడికి ప్రత్యేకంగా ప్రయాణమైనారు. భారతదేశంలో మనం అ

భారత, చైనాల మధ్య సుహృద్భావసాధనే శాంతియాత్ర లక్ష్యం

శంకర్ రావ్‌దేవ్ ప్రకటన

హాట్నా మే 26

భారత చైనా ప్రజలమధ్య సుహృద్భావాన్ని ప్రతిష్ఠించి ఉభయదేశాల మధ్య ఉన్న వివాదాన్ని శాంతియుతంగా పరిష్కార మయ్యేందుకు కృషి చేయటమే ఢిల్లీ నెహింగ్ శాంతియాత్ర ప్రధాన ధ్యేయమని శాంతియాత్ర నాయకుడు శ్రీ శంకరరావు దేవ్ నిన్న నుడివారు.

చైనా ప్రభుత్వం అనుమతించినట్లయితే ఈ యాత్రికులు అక్కడి ప్రజలను కలసి మాట్లాడి ఉభయదేశాల ప్రజలమధ్యసామరస్యం అభివృద్ధి చేయటానికి ప్రయత్నించగలరని ఆయన విలేకరులతో చెప్పారు.

చైనాలో ప్రవేశించటానికి సహాయపడవలసిందని కోరుతూ తాము చైనా శాంతిసంఘానికి లేఖవ్రాశామని కాని ఇంతవరకు దానికి సమాధానం రాలేదని ఆయన తెలియజేశారు పాకిస్తాన్‌లో కూడ ఈయాత్రికుల ప్రవేశం పై పాకిస్తాన్ ప్రభుత్వం ఇంకా తమ దేశంలోకి యాత్రికుల ప్రవేశాన్ని అనుమతించని పక్షంలో వీరు అప్పుడు తిరుగొస్తవలసిన మార్గం లేదా దర్శనం గురించి కార్యక్రమానికి ఇంకా తుదిరూపం ఇవ్వటం జరగలేదని ఆయన వివరించారు.

"హిందీ చీనీ భాయ్ భాయ్" అన్న నినాదాలతో తిరిగివెళ్ళారా అని ప్రశ్నించగా ఆయన పట్టి నినాదాలవల్ల ప్రయోజనముండుతుందని అనుకోనన్నారు

అది ఒకవేళ సత్యమే అయినప్పటికీ శాంతియత్నాలు చైనీయులను దురాక్రమణదారులుగా ఆరోపించటల్లేదు అనికూడాఆయన అన్నారు.

ఈసత్యం చైనీయులకు మిక్కిలుగుడు పడటానికి చానిని వారికి వివరంగా తెలియజెప్పి వారికి నిజం కనబడేటట్టు చెయ్యాలి అని ఆయన అన్నారు.

తరువాత పశ్చిమపాట్నాలోని దిన పూర్ లో ఒక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గాంధీజీ చూపించిన అహింసా మార్గాన్ని ప్రజలు మరచిపోవాడని విజ్ఞప్తి చేశారు. ముగ్గురి పంచతత్వాలకితం గాంధీమహాత్ముడు తెలిగించిన జ్యోతిని ఈ శాంతియాత్రికులు ధరించి ఉన్నారని ఆయన అన్నారు.

నిన్న యిక్కడచేరిన శాంతియాత్రికులు వచ్చే ఆదివారం పుటాపర్తి బయలుదేరుతారు.

సెప్టెంబర్‌లో ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంటు ఎన్నిక

హైదరాబాద్ మే 26 (ఎ ఎన్.ఎన్)

కాంగ్రెసు సంస్థ ఎన్నికల కోసం. జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను నియామకం జూన్ నెల 15వ తేదీలో పని పూర్తి చేయాలని ప్రదేశ్ కాంగ్రెసు అడ్హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ తుల్సీదాస్ జాధవ్ ఎం పి. ఆని నిన్న యిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు ఎ ఐ సి సి. ప్రెసిడెంటు ఎన్నిక సెప్టెంబర్ నెలలో జరుగుతుందని ఆయన అన్నారు,

బొంబాయికి నెహ్రూ ఆగమనం

బొంబాయి మే 26 (పి. టి. ఐ)

భారత ప్రధాని నెహ్రూ మూడు దినాలు గోవాలో పర్యటించి పాండిచ్చేరి మండి విమానంలో బయలు దేరి నేటి ఉదయం పదకొండు గంటల ఇరవై నిమిషాలకు బొంబాయి చేరారు.

శాంతక్రుజ్ విమానాశ్రయం వద్ద శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మహారాష్ట్ర గవర్నర్ ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. ఎం కన్నమ్వార్ బొంబాయి మేయర్ శ్రీ ఇ హెచ్. బందూక్ వాలా. మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పండిట్ నెహ్రూకు స్వాగతమిచ్చారు.

ఈ సాయంత్రం నెహ్రూ ఇక్కడ ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన పరిషత్ సభ్యులతో సమావేశమవుతారు. తరువాత ఆయన ఆదివారం పూటాపర్తి బయలుదేరుతారు.

నల్లజండాలతో సోషలిస్టుల ప్రదర్శన

ఇరవైమంది అరెస్టు

బొంబాయి, మే 26 (పిటిఐ)

హిమాలయ ప్రదర్శన ఆవరణలో సోషలిస్టులు ప్రదర్శన జరపవానికి ప్రయత్నించగా పోలీసులుఇరవైమందిని అరెస్టు చేశారు.

భారత రక్షణ చట్టంక్రింద అరెస్టు చేయబడిన శ్రీ జార్జ్ ఫెర్నాండిస్ మరొక స్థానిక సోషలిస్టు నాయకుని సమీపించి చేయాలని కోరుతూ కేకులలో నల్లజండాలు దరించి సోషలిస్టులు ప్రదర్శన జరపవానికి ప్రయత్నించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ విముక్తే తక్షణ కర్తవ్యం

ఖక్షీ గులామ్ మహమ్మద్ ప్రకటన

జమ్మూ మే 26 (పి.టి.ఐ)

యుద్ధవిరమణ రేఖను ఆధారంగా తీసుకొని కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ప్రతిపాదనను పునస్సంహరించుకోవాలని నిన్న ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ కాశ్మీర్ ప్రధాని శ్రీ ఖక్షీగులాం మొహమ్మద్ అన్నారు

ఇక్కడికి నూట అరవై ఐదుమైళ్లు దూరంలో వున్న పరిహాస్పద పట్టణం పూంచిలో జరిగిన బహిరంగ సభలో చేసిన ప్రసంగంలో కాశ్మీర్ ప్రధాని యింకా యిలా అన్నారు

"పాకిస్తాన్, మొదటినంచల్ల అనేక అమూల్యమైన కాలాలు చేజార్చుకుంది. ఇప్పుడు యీ సమస్య ముగిసింది".

"ప్రస్తుతం జరగవలసినది పాకిస్తాను దురాక్రమణ చేసిన ప్రాంతం నుండి తొలగటమే. దురాక్రమణ దారునకు రాష్ట్రంలో ఒక్క అంగుళమైన దక్కనియ కూడదు"

అర్జెంటీనాలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం

బ్యూనస్ ఐర్స్ మే 26 (రాయిటర్)

జూలై 7 వ తేదీనాడు జరిగే జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టులు పాల్గొనకుండా చేయడానికిగాను అర్జెంటీనా ప్రభుత్వంనేడు కమ్యూనిస్టు పార్టీని తదన్య సంస్థలను నిషేధించినది.

ప్రపంచంలో కెల్లా పెద్దదైన ఉర్లీ పాలకేంద్రం

శ్రీమతి విజయలక్ష్మి చే ప్రారంభోత్సవం

బొంబాయి మే 26 పి టి ఐ

బొంబాయి నగరం పాతలో ఉర్లీ వద్ద సాపించిన పాలకేంద్రం శుక్రవారం సిపాలి సింపే కేంద్రానికి మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ప్రారంభోత్సవం జరిపారు ప్రపంచంలోని ఇ ఫ్యాక్టరీ నిండిలో ఇది పెద్దది

ఖాద్యరాష్ట్ర సమితి అంతర్జాతీయ శిక్షణ కేంద్రాన్ని స్థాపించడం జరిగిది

పార్లమెంటు వ్యవహారాలు: మనం నేర్చుకోవలసిన గుణపాఠాలు

గత కొంతకాలంగా పత్రికలలో ప్రచురితమవుతున్న పార్లమెంటు సమావేశాల విశేషాల దృష్ట్యా చూస్తే మన వ్యాత్యత్యాన్ని పరిశీలించుకోడానికి మనప్రజాస్వామ్య విజయవంతం చేసుకోడానికి అనేక గుణపాఠాలను నేర్చుకోవలసి ఉన్నది

పశ్చిమలలో చాలమందికి పార్లమెంటు సమావేశాలలో పాటించవలసిన పద్ధతి ఉచితానుచితాలు కూన్యమని బయటి వారికి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది అట్టి పద్ధతి నవర్తనకు హారిని నిందించి ప్రయోజనం లేదు ఎందుకంటే పశ్చిమలలో చాలమందికి పార్లమెంటు కొత్త. నిత్య జీవితంలో మనవారు ఏ విషయాన్ని గురించి వాదిస్తారో సందర్భంలో మాముఖ్యంగా తగాయిదాల సందర్భంలో మా ఆమనరించే పద్ధతులనే మన పార్లమెంటు సభ్యులు పార్లమెంటు వ్యవహారాల సైతం ప్రదర్శిస్తున్నారు

మన విద్యా పద్ధతిలో "నమూనా పార్లమెంటు"లను నిర్వహించి యువతీయువకులకు పార్లమెంటరీ పద్ధతులలోమా గౌరవప్రదమైన పాయిలో వర్తనలను కొనసాగించే విధానాలను ఉద్రేక పడవలసిన సందర్భాలలోకూడా హుందాగా వ్యవహరించే తీరును వారికి చేర్చవలసిన అవశ్యకత ఎంతో వున్నది.

శిక్షణ అవసరం

అర్ధ శతాబ్దం క్రిందట నేను విద్యాభ్యాసం చేసిన బెనారస్ యిప్పటి బారడాసి-లో విద్యార్థులు హిందూ పాఠశాలలో పొట్టేల్ హిందూ కళాశాల పార్లమెంట్ వుండేది ఆ పార్లమెంటు సభ్యుడుగా అటు ప్రభుత్వ సభ్యుల స్థానంలోనూ యిటు ప్రతిపక్ష సభ్యుల స్థానంలోనూ వుండి నేను గడించిన అనుభవం లోగడి కేంద్ర శాసన సభలోనూ తర్వాత పార్లమెంటులోనూ 17 యేళ్లు నేను సభ్యుడిగా వున్నప్పుడు నాకు విశేషంగా తోడ్పడింది

ఆ 17 సంవత్సరాలలోమా అధ్యక్షుడుగాని స్పీకరుగా నన్ను మందలించిన సందర్భం ఒక్కటి కూడ లేదని సగర్వంగా చెబుతున్నాను విశేషమనభ సజ్జుడై నా జిజ్ఞాసైతం స్పీకరు మందలింపు కు అప్పుడప్పుడు గురికావల్సి వచ్చింది ప్రభుత్వ సభ్యుణ్ని జిజ్ఞాసిమన్తూ ఆ సభ్యుడికే ఆ విమర్శలు అప్పగిస్తున్నప్పుడు స్పీకరు జోక్యం కల్పించుకొని సభాపతికి విన్నవించాలిగాని నేరుగా ఆ సభ్యున్ని ఏమీ అనరాదని హెచ్చరించారు ఈ సందర్భంలో ఆంగ్ల రాజకీయ శాస్త్ర పండితుడు అన్నము రచించిన రాజ్యాంగం యొక్క నిత్య ధర్మం అన్న గ్రంథం రెండు సంపుటాలు ఎంతో వుపయోగకరమైనవి విద్యార్థి దశలోనూ, యువకుడుగానూ ఆ రెండు సంపుటాలనూ నేను తుణ్ణంగా పఠించాను

పై విషయాలు ఎందుకు చెప్పానంటే మన రాజ్యాంగం కూడ బ్రిటిషు పార్లమెంటు సభ పద్ధతులను అనుసరించి రూపొందించబడినందున మన పార్లమెంటు సభ్యులకు ఆ గ్రంథం ఎంతో వుపయోగకరమని తెలియ చెప్పడానికే పార్లమెంటు సభ్యులు వాటిని చదవడం కూడ అవసరం మైకేల్ మెక్నీలు రచించిన-పేంతెంర్ ఆఫ్ పార్లమెంటు-అన్న గ్రంథం కూడ ఎంతో ఉపయోగకరమైనది. ఈ రెండు గ్రంథాలు పశ్చిమలకు మామూలు పాఠకులకు కూడ ఎంతో విజ్ఞానాన్ని యిస్తాయి

బ్రిటిషు వారి మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే బ్రిటన్ దేశంయొక్క పలించబడని రాజ్యాంగాన్ని మనం లిఖిత రూపంలో పెట్టుకున్నంత మాత్రాన ఒరిగేదేమీ లేదు ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేసుకున్న బ్రిటన్ ప్రజలమన సత్వాన్ని మనం అలవర్చుకోవాలి వారి రాజ్యాంగాన్ని మనం కొరుకున్నందున వారి మన సత్వాన్ని కూడా మనం అలవర్చుకోవడం అవసరం ప్రాప్తం అమెరికాలవంటి దేశాలలో అనులలోనున్న పద్ధతులను గురించి నేను ప్రస్తావించడం లేదు. బ్రిటిషు ప్రజాస్వామ్య పద్ధతిలో కొన్ని అతి ముఖ్యమైన అంశాలున్నాయి. నిజంగా మనం కార్యశూరులవలె వ్యవహరించి జాతీయ కృషిని హాస్యాస్పదంగా తయారు చేయకూడదనుకుంటే ఆ అంశాలను మన సత్వకు పట్టించుకుని వాటిని తుచ తప్పకుండా ఆచరణలో పెట్టాలి.

మన మన సత్వంలోని సిద్ధాంతం ఒకరితత్వ

చైనా తిరిగి దాడి జరిపే అవకాశం లేదట

—జఫ్రుల్లాఖాన్ అభిప్రాయం

న్యూయార్క్, మే 26 (పి టి ఐ)

చైనా - ఇండియాలమధ్య తిరిగి పోరాటం సంభవించే అవకాశం లేదని తాము భావిస్తున్నట్టు పాకిస్తానుకు చెందిన మహమ్మద్ అఫ్రుల్లాఖాను నేడు చెప్పారు.

అయితే ఒకవేళ సంఘర్షణ చెలరేగినప్పటికీ పాకిస్తాను ఆ అవకాశాన్ని వినియోగించుకొని ఇండియాపై దాడి చేసే అవకాశం లేనేలేదని ఆయన చెప్పారు

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడైన మహమ్మద్ ఖఫ్రుల్లాఖాన్ సమితిలో అమెరికా శాశ్వత ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ మధ్య జరిగిన టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా చెప్పారు.

ఇండో-పాక్ సమస్యలు

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వివాదాలపై మధ్యవర్తిత్వ ప్రతిపాదనకు సంబంధించిన ప్రశ్నకు ఖఫ్రుల్లాఖాను సమాధానం ఇస్తూ, గత చరిత్ర మరగతోడడమే జరిగే పక్షంలో మధ్యవర్తిత్వానికి కానీ ఇతరులు తమ పలుకుబడి ఉపయోగించడానికి కాని పాకిస్తాన్ వర్గాలు ముఖంగా లేవనీ కాని స్వయమైన చర్యలకు గట్టి కృషి జరిగేయెడల సుస్థిర త్వం గురించి పాకిస్తాను పరిశీలించ గలదని చెప్పారు.

ఇండియాపై చైనా దురాక్రమణ కమ్రాదం భారత పరిపాలకుల రక్షణ విషయంలో అమెరికా అభిప్రాయం గురించి శ్రీ స్టీవెన్‌సన్ ప్రస్తావించారు.

ఉత్తరదిశ నుండి చైనా కానీ దుర్మార్గపక్షం నుండి కానీ దాడులు జరిగే పక్షంలో బాటిని ఎదుర్కొనే నిమిత్తం ఇండియాకు సహాయం చేయడానికి అమెరికా సంకల్పించినదని ఆయన అన్నారు.

పాకిస్తాను, ఇండియాలమధ్య సమిష్టి రక్షణ ఒప్పందం అభిలషణీయమని స్టీవెన్‌సన్ ఆ తర్వాత రెండు మాటలయితే కాశ్మీర్ వివాదం అడ్డు తగులుతున్నదని. ఈ సమస్య పరిష్కారం పట్టమిరు జాతీయతంలో ఉన్నారా అని ఖఫ్రుల్లాఖానును ప్రశ్నించారు.

ఈ సమస్యపై ఇప్పటి పాలిన ఆరు ఘట్టాల సంప్రతింపులు, సత్వర పరిష్కారం సాధ్యమని ఆశాజనకంగా లేవనీ అయితే ఇతర పద్ధతులను యత్నించడమన్నదని ఖఫ్రుల్లాఖాను బదులు చెప్పారు

విరుద్ధ ఒప్పందం ప్రతిపాదన

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య విరుద్ధ ఒప్పందం సంతకాలు జరగాలని ప్రధాని షాస్త్రీ ప్రతిపాదనపై శ్రీ స్టీవెన్‌సన్ ప్రశ్నించగా

(మిగతా 6వ పేజీలో)

మెడికల్ గ్రాడ్యుయేట్లకు ఎమర్జెన్సీ కమిషన్లు

న్యూఢిల్లీ, మే 23 (పి. టి ఐ).

మెడికల్ కోర్సు పూర్తిచేసి, పట్టభద్రులైన వెంటనే సివిలియన్ వైద్యశాస్త్రాల రిజస్ట్రేషనుకు పూర్వం ఉద్యోగం చేయాలనే నియమం లేకుండా ఎప్పుడు ఎమర్జెన్సీ కమిషను లేదా సాయుధ రెగ్యులర్ కమిషను కోరాలో లెఫ్టెనెంట్ పదవిలో సైనిక వైద్య దళంలో చేరవచ్చు మిలిటరీ సర్వీసు ను రిజస్ట్రేషనుకు పూర్వం అవసరమైన శిక్షణ కాలంలో భాగంగా పరిగణించడం జరుగుతుందని ఒక ప్రకటన తెలియచేస్తున్నది.

కమీషన్ హోదాలకు సెలెక్టు అయిన డాక్టర్లు తాత్కాలిక రిజస్ట్రేషన్ పత్రికేట్లు తీసుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో ఉన్న డాక్టర్లు కూడా దెవ్వాలేసను పద్ధతిపై సైనిక వైద్యదళంలో ఎమర్జెన్సీ కమిషన్లకు తమ తమ శాఖల ద్వారా దరఖాస్తులు పంపుకోవచ్చు.

ఎమర్జెన్సీ కమిషనకు దరఖాస్తుపెట్టుకునే అభ్యర్థుల వయస్సు 45 సంవత్సరాలకు మించరాదు. అయితే నిపుణులు ప్రత్యేకాధికారుల విషయంలో ఈ నియమాన్ని సడలించడం జరుగుతుంది.

ప్రారంభ దశలో లెఫ్టెనెంట్‌కు 600 రూపాయల వేతనం ఒక సంవత్సరం తర్వాత లేదా ఈ లోగా కెప్టెన్‌గా ప్రమోషన్ లభిస్తుంది. ఎమిమిదేళ్ల సర్వీసు పూర్తయిన తర్వాత 1150-50/2-1300 రూపాయల స్కేలులో మేజర్‌గా ప్రమోషనుకు అర్హులౌతారు

ఎమర్జెన్సీ కమిషనలో చేరిన వెంటనే పురుషులు అయితే 1,200 రూపాయలు స్త్రీలు అయితే 800 రూపాయలు అవుట్ ఫిట్ అలవెన్సు అభిస్తుంది నిపుణులకు ఆదనంగా మరి 75 రూపాయలు చెల్లిస్తారు.

ముఖ్యమంత్రుల రాక

(1వ పేజీ తరువాయి)

మదరాసు ముఖ్యమంత్రి (శ్రీ) కామరాజ్ నాడార్ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప కూడా నేడు రాత్రి ఇక్కడికి చేరుకున్నారు

కేంద్ర సహకారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కూడా నేడిక్కడికి వచ్చారు.

సంఘటిత పోరాటానికి నాంది

(1వ పేజీ తరువాయి)

ఆమోదించింది.

దక్షిణాఫ్రికా పోర్చుగీస్‌లతో దౌత్య ఆర్థిక సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని ఆఫ్రికా రాజ్యాలన్నిటిని కోరుతు ఒక తీర్మానం చేసింది

"విదేశీ మైనారిటి ప్రభుత్వాలకు సార్వభౌమాధికారాలను బదిలీ చేయరాదని వలసపాలనాధీన ప్రజలకు ముఖ్యంగా దక్షిణ రొడీషియా విషయంలోను ప్రజలకు విజ్ఞప్తి చేసారు

ఆఫ్రికా సమావేశ బలాలకు తమ దేశంలో శిక్షణ ఇస్తామని ఉగాండా ప్రధాని శ్రీ మిలను ఒబోటు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు

పోర్చుగీస్ వలసపాలన నుండి విముక్తి కల్పించడానికి పదివేల మంది ఆఫ్రికియా వలంటీరు సిద్ధంగా ఉన్నారని అంగోలా విమోచన కార్యక్రమాలలో పాల్గొనే పదవకాశాన్ని వారు వేచి ఉన్నారని ప్రధాని బెన్ బెల్లా ప్రకటించారు ఆయన నేడు ఆడ్డిస్ అబాబా నుండి వెళ్ళిపోయారు

విమోచనోద్యమాలను బలపరుచుకొనుటకు మహాసభ గైకొన్న నిర్ణయాత్మకమైన చర్యలపట్ల ఆయనసంతృప్తి ప్రకటించారు.

జాతి వివక్షతా విధానం వ్యతిరేక ధర్మపోరాటానికి తోడ్పడే విధమే తమ పథకాలు రచయడానికి నిశ్చయించుకొని శాఖాగ్రహణలో ఒక తీర్మానం ఆమోదించింది దక్షిణాఫ్రికాలో ఉద్రిక్త పరిస్థితిని తీసుకువెళ్లి తద్వారా ఏదేశాలగ మంత్రుల ప్రతినిధివర్గాన్ని పంపాలనీ కూడా ఆ తీర్మానం నిర్ణయించారు

జాతి వివక్షత పద్ధతులపట్ల ముఖ్యంగా అమెరికాలో నిర్లక్ష్యపట్ల చూపుతున్న వివక్షతపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తపరిచారు అయితే అమెరికా ప్రభుత్వం గైకొంటున్న చర్యలపట్ల సంతృప్తి ప్రకటించారు

లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీలో ఇతరుల ప్రవేశ సమస్య:

పరిశీలనకు త్వరలోనే కమిటీ ఏర్పాటు: సంజీవయ్య వెల్లడి

జైపూర్, మే 26 (పి.టి ఐ)

వివిధ సమూహాలలో ప్రభుత్వంతో చర్చలు జరపడానికి అత్యధిక సభ్యత్వం కల కార్మిక సంఘాలకు కేంద్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించే హక్కు ఉండాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు

అధ్రోహాపవిష్కరణలపై విలేకరులు అడిగిన ప్రశ్నల పరంపరకు సమాధానమిస్తూ, శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ పరయిన అభ్యర్థి అని పార్లమెంటరీ బోర్డు భావించినదనీ అందువల్ల పోటీ చేయడానికి మొదట ఆయన ఒప్పుకోనప్పటికీ ఆయనకు నచ్చజెప్పి అంగీకరింప చేయడం జరిగినదనీ శ్రీ సంజీవయ్య అన్నారు ఈ ఉపఎన్నికలో పోటీ చేయడానికి చివరకు ఆయన అంగీకరించారు శ్రీ సంజీవయ్య అన్నారు ఈ ఉపఎన్నికలో ఓడిపోయిన కారణంగా శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీమ్ ఇప్పుడు మంత్రి పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించగా తాను ఆయనను ఇలా అనకోనందువల్ల ఈ విషయంపై తన అభిప్రాయం ప్రకటించవలసిన అవసరం లేదని శ్రీ సంజీవయ్య సమాధానమిచ్చారు.

పోటీకి అభ్యర్థిని నిర్ణయించేటప్పుడు ఎవరికి విజయావకాశాలు ఉన్నాయనే విషయాన్ని పరిగణనంగా కాంగ్రెస్ పరిశీలిస్తుందని ఆయన అన్నారు

కాంగ్రెసేతరుల ప్రవేశసమస్య

కాంగ్రెసేతర శాసన సభ్యులను లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలలో చేర్చుకొనే విషయాన్ని పార్లమెంటరీబోర్డు పరిశీలించినదనీ ఏ రాజకీయపార్టీకి చెందని వ్యక్తులు కేరళా నికి ఎప్పుడూ అవకాశం ఉన్నదనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

ఇతర పార్టీలకు చెందిన సభ్యుల విషయాన్ని పి పి సి.లు పరిశీలించి సిఫార్సు చేయాలని ఆయన అన్నారు లోగడ కాంగ్రెస్‌లో ఉండి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోటీచేసిన వారు చేర్చుకొనేదీ కాదనీ ఆయన అన్నారు

రాజస్థాన్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీలో ప్రవేశానికై కాంగ్రెసేతర సభ్యుల నుండి దరఖాస్తు వచ్చినప్పటికీ పార్లమెంటరీ బోర్డుకు బాటిని పంపడం జరగలేదనీ రాజస్థాన్ పి. పి. సి అధ్యక్షుడు శ్రీ హరిదేవ్ జోషి అన్నారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెసేతర సభ్యుల ప్రవేశ నియమం పై పరిశీలన జరిపి విధానాలను రూపొందించడానికి త్వరలో ఒక కమిటీని నియమించి వేయనున్నట్టు ఇంతకు పూర్వం శ్రీ సంజీవయ్య వెల్లడించారు ఈ విధానాలను వర్కింగ్ కమిటీకి సమర్పిస్తారు

అస్సాం-బెంగాల్ రైలు మార్గం

అస్సామ్‌పట్ల కోపాక్రాంతులై వాగులు తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలన్నారనడం పరిశీలనీయమని అస్సామ్ పరిశ్రమల మంత్రి శ్రీ కె వి. త్రిపాఠి ఇదే పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు. వచ్చే రెండేళ్ళలో బెంగాలీ అస్సాములకు బ్రాడ్‌గేజ్ రైల్వే మార్గం నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు

లావోస్ పరిస్థితిపై బ్రిటన్, ఉష్యాల సంప్రతింపులు

లండన్, మే 26 (రాయిటర్)

యుద్ధ విరమణ చేయవలసినదిగా లావోస్‌లో అన్ని పక్షాలకు విజ్ఞప్తి చేసే విషయమై బ్రిటన్ సోవియట్ యూనియన్‌లు కర్చించినట్టు అధికార వర్గాలవారు నేడుఇక్కడ పేర్కొన్నారు

యుద్ధం విరమించి శాంతివా ఒప్పందాన్ని పూర్తిగా అమలు పరచాలని విజ్ఞప్తి చేయవలసినదిగా బ్రిటన్ సోవియట్ యూనియన్‌లను లావోస్‌లోని అంతర్జాతీయకంట్రోల్ కమిషను కోరినట్టు అందు మీదట ఉభయ దేశాలు ఈ సమస్యపై చర్చ జరిపినట్టు ఆ వర్గాలవారు తెలియచేశారు.

లావోస్ స్వతంత్ర సమైక్య, తటస్థ రాజ్యంగా ఉండాలని అంగీకరించిన 1962వ సంవత్సరం జెనీవా సమావేశానికి బ్రిటన్ సోవియట్ యూనియన్‌లు సహాధ్యక్షులుగా పని చేశారు.

లావోస్ పరిస్థితి గురించి చర్చించేనిమిత్తం సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి శ్రీ పెర్ల్ లాగ్రాన్ కోరికపై మాస్కోలో బ్రిటిష్ రాయబారి ఆర్. మంప్రీ బ్రెజనియేతో సమావేశమైనట్టు కలవర్గాలవారు ఇక్కడ విలేకరులకు తెలియచేశారు

అణ్వస్త్ర సముపార్జనకై స్విట్జర్లాండులో జనవాక్య సేకరణ

బెర్నా, మే 26 (రాయిటర్)

అణ్వస్త్రాలను సముపార్జించడంపై సంపూర్ణ స్వతంత్రత కల్గించాలని గ్రేబోనే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చే విషయంపై స్విట్జర్లాండులో నేడుజనవాక్య సేకరణ జరిగింది.

పురుషులు ఓటర్లు యేవన్నదీ నేడు తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారు ఈ విషయంపై ఓటింగ్ జరగడం సంవత్సరంలో ఇది రెండవసారి.

ఆవశ్యకమైతే అణ్వస్త్రాలను సమకూర్చుకోవచ్చని 1963 ఏప్రియల్‌లో ప్రజలు ఓటింగ్ ద్వారా తమ అభిప్రాయం తెలిపారు.

సైనిక బలాలకు అణ్వస్త్రాలు ఉండటా లేదా అనే విషయంపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలుపుకొనే అవకాశం కల్పించిన దేశం బహుశా ఒక్క స్విట్జర్లాండు మాత్రమే అణ్వస్త్రాలను సమకూర్చుకోవాలనే అభిప్రాయానికి ప్రజల ఆమోదం పొందాలని సోషలిస్ట్ మద్దతుతో కూడిన పిటిషన్ వీగిపోయింది.

కనీసం 50 వేల మంది సంతకాలు చేసి పిటిషన్ సమర్పించినప్పటికి ఆ విషయాన్ని ప్రజాభిప్రాయానికి పెట్టడానికి అనుమతి పొందే విధానం ఈ దేశంలోనే ఉన్నది.

ఉమ్మడి సిబ్బంది కౌన్సిల్‌లో టీచర్ల ప్రతినిధులు

యూనియన్ కార్యవర్గం నామినేషన్

హైదరాబాదు, మే 26

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం గత వారం ఇక్కడ సమావేశమై సివిల్ సర్వీసు ఉమ్మడి సిబ్బంది మండలిలో ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులుగా శ్రీ కె రామచంద్రారెడ్డిని శ్రీ జామలరావు అంజయ్యను నామినేట్ చేసింది

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె వి యోగేంద్ర హైదరాబాదు పరిషత్ సంఘప్రధానుడు శ్రీ పి రామయ్యను మండలికి ప్రత్యామ్నాయ సభ్యులుగా కూడా సంఘ కార్యవర్గం నామినేట్ చేసింది.

అధునాతన విధానాల ద్వారా అటవీ సంపద అభివృద్ధి

రామ్‌సుభాగ్ సింగ్ సూచన

పాట్నా, మే 26 (పిటిఐ)

అడవులు బాగా సమకూరేట్టుగా అటవీ సంపదను పెంపొందించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ నేడు అన్నారు.

అడవులను పరిరక్షించుకోవడం జరుగుతున్నదని దానికి రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని అన్నారు.

అటవీ కార్మిక సహకార సంఘాల సదస్సొకటి కార్మిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు

భారత దేశంలో పాడు అవుతున్న భూమి అప్పటికే చాలా ఎక్కువగా ఉన్నదని ఆయన అన్నారు అటవీ పరిరక్షణ కార్యక్రమం నిర్వహణకు అధిక వ్యయం అవుతుందని భయపడే పక్షంలో కనీసం వరకు అడవులను ఉంచాలనే లక్ష్యాన్ని సాధించడం కష్టమని ఆయన అన్నారు

ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్ యస్ కన్నమ్‌వార్ అధ్యక్షత వహించారు. అటవీ సర్వేపరాల పెంపుదలకు అనూకూల్యం కల్పించడానికి పథకం వేస్తున్నట్టు ఆయన తెలిపారు

అడవులు తమ స్వంతవనాల భావం అడివాసులలో కలగజేయాలని ఆయన అన్నారు

అడివాసులను తిరిగి స్థిరనివాసం కల్పించడానికి కాము చర్యలు గైకొంటున్నామని ఆయన అన్నారు

అడవులలో పనిచేసే కార్మికుల సహకార సంఘాల సభ్యులకు వేతనాలను పెంచడంపట్ల ఆయన అసంతృప్తి ప్రకటించారు.

అటవీ పంపిణీ అభివృద్ధికై ప్రణాళిక పద్ధతులను అనుసరించాలని డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ అన్నారు కలపవాణ్యాన్ని కూడా పెంచాలని ఆయనఅన్నారు,

పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీకి రాక్ ఫెలర్ ఫౌండేషన్ విరాళం

న్యూయార్క్, మే 26 (రాయిటర్)

లూడియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి రాక్ ఫెల్లర్ ఫౌండేషను సంస్థ 82వేల డాలర్ల విరాళం మంజూరు చేసినట్టు నేడు ప్రకటించారు.

రెండు పరిశోధనాత్మక కేంద్రాల అభివృద్ధికి గ్రంథాలయానికి పుస్తకాలు పరిశోధనాగారానికి పరికరాల సౌకర్యతకుగాను ఈ విరాళం మంజూరు చేయడం జరిగింది

పొండిచేరి వైద్యకళాశాలకు కూడా ఈ సంస్థ విరాళమిచ్చింది

అమెరికా, యూరప్ జపాను పశ్చిమ జర్మనీ కాయ్‌రోండ్ లోని కళాశాలలలో బోధనా పద్ధతులను పరిశోధన మొదలైనవాటిలో అభ్యయనకై పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ప్రేమ్ నాథ్ ఖాన్‌కు 9 150 విరాళం మంజూరు చేసింది

రాజస్థాను వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ సోర్దన్ బలభద్ర కుమార్ హుజాకు కోయంబత్తూరు అవినాశలింగం హోమ్ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ యల్ పి దేవదాసులు కూడా విరాళాలు మంజూరు చేశారు,

తాడేపల్లిగూడెం వర్తకుల సంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)

తాడేపల్లి గూడెం మే 26

వర్తకులు తమపురాతన ఆచారాలను విడనాడి వినియోగదారులు ప్రభుత్వ శ్రేయస్సుకు అనుగుణంగా వర్తించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం విన్న ఇక్కడ ఉద్బోధించారు

స్థానిక వర్తకుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనపైవిధంగా ఉద్బోధించారు

వర్తకులు జాతీయ ఇబ్బందులనుబట్టి సామగ్రుతి ప్రకటిస్తూ రాష్ట్రప్రభుత్వం పన్నుల విధానాన్ని అమలు పరించాలని శ్రీ తెన్నేటి సూచించారు

ఈ సమావేశానికి ముద్దర సత్యనారాయణ అధ్యక్షత వహించారు

ఈ సందర్భంలో శ్రీ యు తులు లోడండరామయ్య బందనరెడి శ్రీ లింగం చర్ల గుప్తేశ్వరరావు ఎలి అంజనేయులు కె కోటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు

సోషలిస్టు పార్టీల సమైక్యతా ప్రయత్నాలు అడుగంటినట్టే

యస్. యన్. ద్వివేది ప్రకటన

న్యూఢిల్లీ, మే 26 (పిటిఐ)

డాక్టర్ లోహియా, శ్రీ రాజ్ నారాయణ్ సింగ్‌ల ఇటీవల ప్రకటనల సోషలిస్టు ఐక్యతకు అవకాశాలు ప్రస్తుతానికి అంతరించినట్లేనని యిస్ పి ఉపాధ్యక్షుడు మహేంద్రనాథ్ ద్వివేది నేడిక్కడ ప్రకటించారు.

కొన్ని ప్రత్యేక సమస్యలపై తమ పార్టీ కమ్యూనిస్టు జనసంఘం స్వతంత్ర పార్టీలతోకలసి కృషిచేస్తుందని డాక్టర్ లోహియా ప్రకటించినట్టుగా పార్టీ పత్రికలలో ప్రచురితమైనది.

సోషలిస్టుపార్టీ పి యస్. పితో ఐక్యత పాదించే విషయంలో చిత్తశుద్ధితో ఎన్నడూ కృషిచేయలేదనీ, పార్టీలోని అసమాయుల ఒత్తిడికి లొంగి నాయకులు సంధానాలకు తహతహ జరిపినటు విదితమైనదనీ ద్వివేది అన్నారు

హరూరాబాద్‌లో డాక్టర్ లోహియా నిజమయితే ఆ పార్టీ నాయకులు తిరిగి ధైర్యాన్ని పుంజుకొని తమ అనుయాయులలోని ఐక్యతా భావాలకు తగ్గ మార్గాలు కట్టించాలని యత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

"తమకు కావలసిన ఐక్యతకిమిటో సోషలిస్టులు నిర్ణయించుకోవలసి ఉన్నది తోటి సోషలిస్టులతో వారు లేక అభివృద్ధి విరోధక మతోన్మాద కమ్యూనిస్టు అవకాశవాద ముఠాలతో వారు ఏదో ఒకటి వారు నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు

సాంఘికంగా అభివృద్ధి నిరోధ నియంత్రణ పాలకులకు వ్యతిరేకంగా కాంగ్రెసుకు సోషలిస్టు ప్రజలతరంగాను ఏలాంటి చిత్తడులకైనా వారుర్కొంటూ పి.యస్.పి. కృషిని కొనసాగిస్తుందని ఆయన అన్నారు

గ్రేన్స్‌బరోలో పాక్షికంగా నీగ్రో ప్రదర్శనల విరమణ

గ్రేన్స్‌బరో, మే 26 (ఎఫ్ ఎ)

జాతివివక్షతకు వ్యతిరేకంగా రుండు వారాలనుండి జరుగుతున్న శాంతియుత ప్రదర్శనలను గత శనివారం నుండి 48 గంటలపాటు విరమిస్తున్నట్టు ప్రకటించారు

సోమవారం పాయంత్రం వాలుగు గంటలకల్లా స్థానిక కాలమానంప్రకారంగా సమస్యలకు పరిష్కరించకపోతే ప్రదర్శనలు పునం ప్రారంభిస్తామని 21 సంవత్సరాల విద్యార్థి గ్రేన్స్‌బరో ఉద్యమ నాయకుడు అయివలల్ థామస్ అన్నారు

గౌహతి బ్రిడ్జికి వచ్చేనెల 7న పదాని ప్రారంభోత్సవం

గౌహతి, మే 26.

బ్రహ్మపుత్రానదిపై ఇక్కడ నిర్మించిన బ్రిడ్జికి వచ్చేనెల 7వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది.

రైల్వేమంత్రి పట్టాభి స్వరణ్ సింగ్ తో పాటు వచ్చేనెల 7వ తేదీ ఉదయం ప్రధాని ఇక్కడకు వచ్చారు ఆయన అరేరోజున వేరొ పర్యటనకు వెళ్లారని ఇక్కడ లభ్యమైన సాంకేతిక కార్యక్రమాలద్వారా తెలుస్తున్నది

ప్రధాని శ్రీమతి ఇక్కడ ఉండే సమయంలో అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి పి చాలిహాతోటి ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులతోటి చర్చలు జరుపుతారు.

అక్రమ వ్యవహారాలకు పాల్పడిన పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైదరాబాద్, మే 26 (ఏ యస్. యస్)

కడప జిల్లాలోని చెన్నూరు, గుంటూరు జిల్లాలోని సాతులూరు వందవరం పంచాయతీల అధ్యక్షులను సంబంధించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు అధ్యక్ష పదవుల నుండి తొలగించారు.

ధన దుర్వినియోగం మొదలైన వేరాలకు పాల్పడిన కారణంగా పై గ్రామాల పంచాయతీల అధ్యక్షులను తొలగించడం జరిగింది.

కెన్యాలో పోలింగ్ సమాప్తి

నేడే ఎన్నికల ఫలితాల ప్రకటన ప్రారంభం

నైరోబీ, మే 26 (ఎ. ఎఫ్. పి)

కెన్యా ఎన్నికలలో నేటి ఆఖరి పోలింగ్ రోజున భారీ వర్షాలు పడడంతో వేడిమితోపాటు ప్రజల లో ఉదాసీనత కూడా పడలేదు.

రాజధాని నగరంలో నేటి రోజులా ప్రశాంత పరిస్థితి నెలకొన్నది ఎక్కడా ఎటువంటి సంఘటనలూ జరిగినట్టు వార్తలు లేవు.

ఓట్ల లెక్కింపు రేపు ప్రారంభమవుతుంది. పార్లమెంటు సీటులలో పెక్కు నియోజక వర్గాల ఫలితాలు రేపు పాయంకాలానికల్లా ప్రకటిస్తారు

సెనెట్ మరియు అసెంబ్లీ స్థానాల ఫలితాలను మాత్రం మంగళవారం మధ్యాహ్నం ప్రకటిస్తారని తెలుస్తున్నది.

బకాయిలు రెండేళ్లకు మించితే వోటింగ్ హక్కు రద్దు

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని సూచన

ఐక్యరాజ్యసమితి, మే 26, రాయిటర్

ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కలిగిన ఏ దేశమైనా రెండేళ్ళకుపైగా సమితికి చెల్లించవలసిన డబ్బును చెల్లించని పక్షంలో ఆదేశాలకి వోటింగ్ హక్కును రద్దు చేయాలని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహమ్మద్ ఖఫ్రుల్లాఖాను నేడు చెప్పారు

శాంతి పరిరక్షణ చర్యల వ్యయాన్ని సమితి సభ్యదేశాలు అన్నీ భరించవలసినదేనని అంతర్జాతీయ న్యాయస్థానం సలహా రూపంలో ప్రకటించిన అభిప్రాయాన్ని అనుసరించాలని శ్రీ ఖఫ్రుల్లాఖాను చెప్పారు సలహాను జనరల్ అసెంబ్లీ గత సంవత్సరం ఆమోదించింది

అంతర్జాతీయన్యాయస్థానంతాలింగ్ వ్యతిరేకత వాదని ఇతరులు తెలిపించడానికి సమితి చార్టర్‌లో పేర్కొన్న రెండేళ్ళ గడువు సమితి ఆసక్తి బడ్జెట్ నిర్ణయాలకు మాత్రమే వర్తిస్తుందికాని శాంతి పరిరక్షణకు గైకొన్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన వ్యయానికి వర్తించదని సోవియట్ కూటమి వాదం

శాంగోలోను, మధ్యప్రాచ్యంలోను శాంతి స్థాపనకు అయినవ్యయాలకు పశ్చిమ రాజ్యాలు 480 లక్షల డాలర్లు సమితికి బాకీ పడింది

"మద్యపాననిషేధాన్ని రద్దుచేసే ప్రసక్తి లేనేలేదు"

ప్లానింగ్ కమిషను సభ్యుడు శ్రీ మన్నారాయణ్ స్పష్టీకరణ

విజయవాడ, మే 26 (పి టి ఐ)

మద్యపాన నిషేధాన్ని రద్దుచేసే ప్రసక్తి లేనేలేదని ప్లానింగ్ కమిషను సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నేడు ఇక్కడ అన్నారు

మద్యపాన నిషేధాన్ని రద్దుచేస్తే కొత్త సమస్యలను తలెత్తేయవచ్చాని అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా మద్యపాన నిషేధాన్ని రద్దుచేసే బదులు దానిని అమలుపరచడంలోని లోపాలను సవరించడం అవసరమని శ్రీమన్నారాయణ్ సమాధానమిచ్చారు

మద్యపాననిషేధం అమలులో లోపాలను పరిశీలించి నివారణోపాయాలను సూచించవలసినదని కోరుతూ ముగురు సభ్యులుగల పరిశీలక బృందాన్ని ప్లానింగ్ కమిషను ఈ వారకే నియమించినదని ఆయన తెలిపారు ఈబృంద నివేదిక ముఖ్యమంత్రులకు సమర్పించడం జరుగుతుంది దానిపై వారు చర్చలు గైకొంటారని ఆయన అన్నారు

సమితికి కాన్ఫెడరేషన్ విజ్ఞప్తిపై దక్షిణాఫ్రికా సంఘ కౌన్సిల్ వ్యాఖ్య

జోహాన్స్‌బర్గ్, మే 26 (రాయిటర్)

దక్షిణాఫ్రికా జాతి వివక్షతా విధానంపై సమితి తీర్మానం కలుగజేసేమోతాలని విజ్ఞప్తి చేయడం అంతర్జాతీయ కార్మిక సంఘాల కాన్ఫెడరేషన్ సమితికి సమర్పించిన మెమోరాండంలో ఈ దిశగా సదజాలం ఉపయోగించినదని దీనివల్ల అన్ని జాతుల కార్మికుల పరిస్థితి మరింత దుర్భరంకాగలదని దక్షిణాఫ్రికా కార్మిక సంఘ కౌన్సిల్ నేడు వ్యాఖ్యానించింది,

పరిషత్తులకు హరిజన హాస్టళ్ళ అప్పగింత పట్ల ప్రాతికూల్యం

మేనేజర్ సంఘం తీర్మానం

హైదరాబాదు, మే 26 (ఏ. యస్. యస్)

ఆంధ్రప్రదేశ్ వారిజన గిరిజన ఇంకా ఇతర వెనుకబడిన తరగతుల హాస్టళ్ళ మేనేజర్ల సంఘం కార్యవర్గం నేడిక్కడ శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన సమావేశమైనది.

ప్రభుత్వ సహాయంతో నిర్వహించబడుతున్న హాస్టళ్ళను జిల్లా పరిషత్తులకు పంచాయితీ సమితులకు అప్పగిస్తూ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

విజయవంతంగా అడ్డిస్ అబాబా శిఖరాగ్ర మహాసభ సమాప్తి

ఆఫ్రికా సమైక్యతా సాధన ఛార్టరుపై సంతకాలు

పరాధీన ప్రాంతాల విమోచనకు ప్రత్యేక నిధి ఏర్పాటు

అడ్డిస్ అబాబా మే 26. (ఎ. ఎఫ్ పి)

ఆఫ్రికా సమైక్యతా సాధన ఛార్టరుపై ఆదేశాల అధినేతలు గత రాత్రి ఇక్కడ సంతకాలు చేసారు.

ఆఫ్రికా సమైక్యతా సాధనపథకంపై అర్ధరాత్రి సమయంలో సంతకాలు జరిగిన అనంతరం గం 1-35 నిముషాలకు (స్థానిక కాలమానం) శిఖరాగ్ర మహాసభ పూర్తి అయింది.

ఈ ఛార్టరుపై సంతకం చేయనిది ఒక్క మొరాకో మాత్రమే. మొరాకో రాజు హుస్సేన్ కాని విదేశాంగమంత్రి అహ్మద్ బాలా ఫెజ్ కానీ సమావేశానికి హాజరు కాలేదు. మొరాకో ప్రతినిధిగా ఉన్న వారిలో ఒకరు హోజర్ యూరు

ఈ సంతకాల కార్యక్రమానికి పూర్వమే సెనెగల్ మెడగాస్కర్ అధ్యక్షులు అడ్డిస్ అబాబా నుండి వెళ్ళిపోయారు. వారి తరపున ఆ దేశాల ఎదేశాంగ మంత్రులు ఛార్టరుపై సంతకాలు చేసారు.

బెన్ బెల్లా అంకురార్పణ

ఈ ఛార్టరుపై హర్షధ్వానాల మధ్య పవిత్రమంగా సంతకం చేసినది అల్జీరియా ప్రధాని అహ్మద్ బెన్ బెల్లా.

తర్వాత వరుసక్రమంలో మిగతా రాజ్యాల అధినేతలందరూ సంతకాలు చేసారు. రాజ్యాల అధినేతలు సంతకాలు చేస్తున్న సమయంలో భవనం యావత్తు హర్షధ్వానాలతో ప్రతిధ్వనించింది.

సిలాసీ ప్రసంగం

ఈ సంతకాల కార్యక్రమం పూర్తి కాగానే ఇథోపియా చక్రవర్తి హైలీ సిలాసీ ప్రసంగిస్తూ ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాల ఈ శిఖరాగ్ర సభ "ఆఫ్రికా చరిత్రలో ప్రధాన ఘట్టంగా నిలుస్తుం"దని అన్నారు.

"ఈ ఖండ సమైక్యత వేలాది సంవత్సరాలు వర్ధిల్లుగాక" అని ఆయన అన్నారు.

"భవిష్యత్ కార్యక్రమంపట్ల ఈమహా సభమనలో విశ్వాసాన్ని స్థైర్యాన్ని కలుగజేసింది" అని ఇథోపియా చక్రవర్తి వర్ణించవలసిన రీతిలో అన్నారు. ఆయన యీ మాటలు అంటున్నప్పుడు కొద్దిగా నిదలితులై నట్టు కనిపించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"విజయ కాంక్షతోటి మీరి పథకం విచ్చేసారు మనం విజయం పొందించాము సంఘటితంగా మన సమస్యలన్నిటినీ పరిష్కరించుకోవడానికి మార్గాన్ని ఏర్పరచుకోవడంతో సహా లక్ష్యాన్ని పొందాము.

"ఏ ఒక్కరూ స్వతంత్రంగా మనలేరు ఏ ఒక్కరూ తమ సమస్యలకూ తామే పరిష్కరించుకోజాలరు"

విమోచనోద్యమానికి ప్రత్యేకనిధి

పరాధీన ఆఫ్రికా రాజ్యాల విమోచనోద్యమాలకు పరికర సంపత్తి సమకూర్చి సహకరించే నిమిత్తం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడానికి శిఖరాగ్ర మహాసభ ఆమోదించినట్లు అభిజ్ఞవర్గాల వారు తెలిపారు.

పరాధీన రాజ్యాల విమోచనకు ఒక నిర్దిష్ట తేది నిర్ణయించరాదని ఆఫ్రికా రాజ్యాల అధినేతలు నిర్ణయించినట్లు తెలుస్తున్నది

నిధి సేకరణకు కమిటీ

నిధి సేకరణకై ఇథోపియా అల్జీరియా ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఉగాండా టాంగనీకా, గినీ కాంగో లియోపోల్విల్, సెనెగల్, అల్జీరియాలతో కొమ్మిది రాజ్యాలతో ఒక కమిటీని ఏర్పాటు చేసారు రెండు వారాలలో ఈ కమిటీ సమావేశమవుతుందని అభిజ్ఞ వర్గాలవారు అన్నారు. ఈ కమిటీ ప్రధాన కార్యాలయం దారుస్సలామ్‌లో ఉంటుంది.

ఆఫ్రికా సమైక్యతా దినోత్సవం మే 25వ తేదీన జరపాలని నిర్ణయించారు.

కుంభవర్షం వల్ల జోర్హాట్ పల్లపు ప్రాంతాలు జలమయం

జోర్హాట్ మే 8 (పి టి ఐ)

నేడు ఉదయం ఇక్కడ కుంభవర్షం కురియగా పట్టణంలోని పల్లపు ప్రాంతాలు జలమయమైనవి.

కొన్ని ఇళ్ళలోకి నీరు రావడంతో ఆ కుటుంబాల వారు వంటలు చేసుకోకుండానే వెలికి రావలసివచ్చింది.

బ్రహ్మపుత్రానది దక్షిణపు కట్టపై ఉన్న కొన్ని పూరిళ్ళకు వష్టంకలిగింది

ఇరాన్ పర్యటనకు బ్రజ్నేవ్ అంగీకారం

టెహరాన్ మే 23 (ఎ ఎఫ్ పి)

వచ్చే నవంబర్ నెలలో ఇరానును సందర్శించవలసిందిగా షా పహ్లవీని రష్యా అధ్యక్షుడు బ్రజ్నేవ్ అంగీకరించినట్లు వేడుకుడ అధికార ప్రకటన వెలువడింది.

షా రెజా పహ్లవీ 1959లోనే రష్యాలో అధికార పర్యటన జరిపారు 1959లో రష్యా అధ్యక్షుడు ఇరాను పర్యటన అవసరమవుతున్నది కాని రెండుదేశాల మధ్య వైమనస్యాలు పొడసూపడంతో అది సాధ్యపడలేదు

వచ్చే నవంబర్ 16వ తేదీన బ్రజ్నేవ్ టెహరాన్ నగరానికి వస్తారు.

ఇరాక్‌లో 10 మంది సైనాధికారులపై మరణశిక్ష అమలు

బాగ్దాద్ మే 26 (ఎ ఎఫ్ పి)

పదిమంది మిలిటరీ సేవను ఒక సివిలియన్ పై నేడు ఉదయం మరణదండన అమలు జరిగినట్లు బాగ్దాద్ మిలిటరీ గవర్నర్ అధికారికంగా ప్రకటించారు

కాసిమ్ ప్రభుత్వాన్ని గత ఫిబ్రవరిలో జరిగిన తిరుగుబాటును వ్యతిరేకించిన నేరంపై సైనిక న్యాయస్థానం ఈ 11 మందికి మరణశిక్ష విధించింది.

నేడు అమలు జరిగిన మరణశిక్షలకు విన్నట కుట్రయత్నంతో ఏ లాంటి సంబంధం లేదు అని తెలుస్తున్నది.

బస్సు బోల్తాపడి ఆర్గురికి గాయాలు

దేవరుప్ - కుర్దుండా రోడ్డులో సంఘటన

తన్నగిరి మే 23 (పి. టి. ఐ)

తూర్పుగోదావరి జిల్లాలోని దేవరుప్ కుర్దుండా రోడ్డుపైన ఒక ప్రభుత్వ ట్రాన్స్‌పోర్ట్ బస్సు ఒక గుంటలో బోల్తాపడగా ఆరుగురికి గాయాలు తగిలాయి. వీరందరు స్వల్పంగా గాయపడ్డారు.

బస్సులో మొత్తం 18మంది ప్రయాణికులున్నారు

క్షతగాత్రులు కంట్రోలర్ వెంటనే ప్రమాదంసంభవించిన స్థలానికి వెళ్ళారు గాయపడ్డవారికి చికిత్సనిమిత్తం అస్పత్రికి తీసుకెళ్ళారు

పాఠ్య గ్రంథాల ప్రచురణకు కేంద్ర ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ మే 26 (పి.టి.ఐ.)

భారతీయ రచయితలు రచించిన పాఠ్యపుస్తకాలు యూనివర్సిటీ పాఠ్య గ్రంథాల ప్రచురణకు తోడ్పడే నిమిత్తం కేంద్ర విద్యాశాఖ పథకాన్ని రూపొందించింది

విద్యార్థులకు సరసమైన ధరలకే పాఠ్య గ్రంథాలు రిఫరెన్సు గ్రంథాలు లభ్యం చేయడం ప్రాథమికంగా గ్రంథాలను రచించిన భారతీయ రచయితలను ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం.

తృతీయ త్రైమాసికలో ఈ పథకానికి 4 లక్షల రూపాయలు కేటాయించారు ఒక్కొక్క గ్రంథం ప్రచురణకు కనీసం 5 వేల రూపాయల వరకు సహాయం లభిస్తుంది కేటాయించిన నిధులను శాస్త్ర సాంకేతిక గ్రంథాలకు సాంఘిక శాస్త్ర గ్రంథాలకు సంపిణీ చేయడం జరుగుతుంది

కమ్యూనిస్టు చైనా నుండి తప్పించుకు వచ్చినవారికి పన్నుల మినహాయింపు

ఫార్మోజా మంత్రివర్గ నిర్ణయం

తైపే మే 26 ఎ.పి)

కమ్యూనిస్టు చైనా నుండి తప్పించుకు వచ్చినవారికి ప్రభుత్వం ఇచ్చే నగదు బహుమతులపై పన్నులు ఉండరాదని ఫార్మోజా మంత్రివర్గం నిర్ణయించింది

గత సంవత్సరం కమ్యూనిస్టు చైనా నుండి తప్పించుకువచ్చి మిగ్ విమానం పైలెట్ రేడియో రేపిస్కు ప్రభుత్వంనుండి బహుమతిగా లభించిన 1000 పౌన్సుల బంగారంపై ఆదాయం పన్ను చెల్లించాలా లేదా అనే సమస్యపై మంత్రి వర్గం ఈ నిర్ణయం గైకొన్నది

వనస్పతి గరిష్ఠ ధరల ప్రకటన

న్యూఢిల్లీ మే 26 (పి. టి ఐ)

వనస్పతి టోకు చిల్లర ధరలు పరిశ్రమ ప్రభుత్వం కలసి నిర్ణయించి నేడు ప్రకటి చటం జరిగింది

వనస్పతి ఫ్యాక్టరీ ధర హోల్ సేల్ రిటేల్ ధరలు తమంతట తామే నిర్ణయించగలమని పరిశ్రమవారు ప్రభుత్వానికిచ్చిన హామీని పురస్కరించుకొని ఈచర్యా తీసుకోవడం జరిగింది తమంతట తామే ధరలు క్రమబద్ధం చేసే హామీపై ధరల అదుపుదల చట్టం వర్తింపుకుండి వనస్పతిని మినహాయించగలమని ప్రభుత్వం గతవారం ప్రకటించింది

ఫ్యాక్టరీ స్థాయిలో వనస్పతి ధరకిలో గ్రాం ఒక్కంటికి రెండు రూపాయల 68 నయాపైసలు రెండు రూపాయల 56 నయాపైసల మధ్య ఉంటుంది రిటేల్ ధరలు కిలోగ్రాం ఒక్కంటికి మూడు రూపాయల 84 నయాపైసలు.

ఈ ధరలు ఢిల్లీ జోనుకు సంబంధించిన రాజధానులకు వర్తిస్తాయి.

దేశం మొత్తాన్ని ఆరు జోన్లకింద విభజించుమించు ఇవే ధరలు అన్ని జోన్లకు వర్తిస్తాయి.

క్విమాయ్ దీవులపై కమ్యూనిస్టు చైనా శతఘ్ని కాల్పులు

తైపే మే 26 (ఎ పి)

క్విమాయ్ దీవులపై కమ్యూనిస్టు చైనీస్ దళాలు నిన్న రాత్రి 750కి పైగా శతఘ్ని గోళాల వర్షం కురిపించినట్లు ఫార్మోజా రక్షణశాఖ నేడు ప్రకటించింది

నిర్బంధ పొదుపు పథకం జులై 1 నుండి అమలు

(వెనుక పేజీ తరువాయి)

డిక్రీలు వర్తించవు. తమ అనంతరం డిపాజిట్ల మొత్తం ఎవరికి చెందాలో వారి పేరు నిర్దేశించవచ్చు. వారసత్వం వారి సర్టిఫికెట్లు వగైరాలతో సమిత్తం లేదు

పరిహేను వందలు అంతకుపైగా అమ్మకం పన్ను పరిమితికి లోపుగా ఆదాయం వున్నవారు వేతనంలో 11 శాతానికి తగ్గకుండా జీవిత భీమా ప్రావిడెంట్ ఫండ్ వాటా కడుతున్నట్లయితే వారు ఈ నిర్బంధ పొదుపు డిపాజిట్లు చెల్లించనక్కరలేదు.

ఆదాయం పన్ను పరిమితిలోపడిన వేతనాలు గల ఉద్యోగులు సహజమూలు తమ వేతనాలలో మూడు శాతం ఈ డిపాజిటు కింద చెల్లించవలసి ఉంటుంది వత్సర జూన్ 1 నుండి ప్రారంభమవుతుంది కాబట్టి ఈ సంవత్సరం చెల్లించే మొత్తాలు 2-1/2 శాతం చొప్పునవే చెల్లించవలసి ఉంటుంది

అమ్మకం పన్ను చెల్లించే వారికి మాత్రం ఈ సౌకర్యం ఉండదు

డిపాజిటు రొక్కం రూపంలో లేదా చెక్కు రూపంలో చెల్లించవచ్చు. పోస్టాఫీసులో కూడా చెక్కులు స్వీకరించడానికి ఏర్పాట్లు చేశారు

వార్షికాదాయం ఆరువేలు అంతకు లోపుగా ఉన్నట్లయితే మూడుశాతం ఆరువేలకు మించితే మొదటి ఆరువేలపై 3 శాతం తక్కిన మొత్తం 2 శాతం డిపాజిటు చెలించవలసి ఉంటుంది

ప్రతి డిపాజిటుకూ పాస్ బుక్కుల ద్వారా వేర్వేరు రశీదు లివ్వడానికి ఏర్పాటు చేశారు.

ఆదాయపు పన్ను చారిలమండి మినహాయింపు పొందడానికి ఈ పాస్‌బుక్కులను ఆదాయం పన్ను శాఖవారికి చూపవచ్చు

ఈ పథకం దిగువ పేర్కొన్న సంస్థలకు చెందిన ఉద్యోగులందరికీ వర్తిస్తుంది

1. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2 సైనిక సంస్థలు 3. విదేశ కంపెనీలతో సహా మొత్తం ప్రయివేటు కంపెనీలు (ప్రభుత్వరంగ కంపెనీలు 4. కార్పొరేషను సహకార సంఘాలు, 5 అమ్మకం పన్ను చెల్లించే వ్యక్తులు సంస్థలు.

1963-64 సంవత్సరానికి సంబంధించినంత వరకూ వేతనాలుపొందే ఉద్యోగులుకాక ఇతరులుమాత్రమే 1963-64 సంవత్సర వార్షికాదాయం చెల్లించాలి 1963-64 పన్ను సంవత్సరానికి జీవితాదాయ పాలసీ ఈ బిలు పథకం ప్రకారం పొదుపు చేయాలి. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో వేతనాలు పొందేవారు. 1964-65 సంవత్సరంలో అదనపు సర్చార్జీ చెల్లించవలసి ఉంటుంది ఇదేవిధంగా వర్తమాన ఆర్థిక సంవత్సరంలో అడ్వాన్సు పన్ను భాగంగా అదనపు సర్చార్జీ చెల్లించాలి. వర్తమాన సంవత్సరంలో చెల్లించవలసిన పన్ను అడ్వాన్సు వేతనాల నుండి మినహాయించి ఈ పథకం అవకాశం కల్పిస్తుంది.

1963-64వ సంవత్సరానికి చెల్లించవలసిన నిర్బంధ పొదుపు మొత్తాలను వచ్చే జులై ఒకటవ తేదీనుండి మూడు నెలలలోగా చెల్లించడానికి వీలుగా దానిలో సౌకర్యం కల్పించారు.

ఈ విధంగా చేస్తే ఆదాయపు పన్ను శాఖనుండి బాపసు చేయడం ద్వారా అదనపు చార్జీనుండి ఈ మొత్తాన్ని తగ్గించడానికి వీలవుతుంది.

ఉద్యోగులకు వర్తింపు

ఈ కింద పేర్కొన్న వాటిలోని ఉద్యోగులందరికీ ఈ పథకం వర్తిస్తుంది.

1. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు
2 స్థానిక సంస్థలు,
3. విదేశ ప్రభుత్వ కంపెనీలతోసహా అన్ని కంపెనీలు.
4. సహకార సంఘాలతో సహా కార్పొరేషనులు.
5. సంవత్సరానికి రు. 1500లు కాక ఆదాయపుపన్ను స్థాయిలోపుగా దానికంటె ఎక్కువ మొత్తం వేతనం పొందాము ఆదాయపు పన్ను చెలించవలసిన వ్యక్తులు కాక సంఘాలు.

ఈ ఉద్యోగులకు చెలించే జీతాలనుండి నిర్బంధ పొదుపు మొత్తాలను మినహాయించవలసిన బాధ్యత యజమానులకు అప్పగించడం జరిగింది.

సంవత్సర వేతనంలో మూడుశాతం నిర్బంధ పొదుపు మొత్తం కింద వసూలు చేయడం జరుగుతుంది

వచ్చే జూలై నుండి ఈ పథకాన్ని అమలు పరుస్తున్నందున 1963-64వ సంవత్సరంలో సంవత్సర వేతనం నుండి 2-1/4 శాతం మాత్రమే నిర్బంధ పొదుపు మొత్తాన్ని వసూలు చేస్తారు జీవిత భీమా రూపంలోకాని, ప్రావిడెంట్ ఫండ్ రూపంలోకాని తపాలా ఆఫీసులో గాని పదిహేను సంవత్సరాల క్యుమి లేటివ్ డిపాజిట్ రూపంలో కాని ఉద్యోగులు తమ ఆదాయం నుండి పదహారోవ శాతం ఇప్పటికే చెల్లిస్తున్న వారిని మాత్రం ఈ పథకం నుండి మినహాయించడం జరిగింది. ఈ పథకంలో ముఖ్యమైన విశేషం ఇదే.

ఈ రూపాలలో ఏ ఉద్యోగి ఎంత మొత్తం ఆ సంవత్సరం చెలించేదీ సంవత్సరారంభంలో తెలియ జేయాలి ఉద్యోగి తెలిపినదానిని వరిశీలించి పదకంలో ఆ వ్యక్తి చెలించిన మొత్తం ఆదాయంలో పదహారవ శాతం కంటె తక్కువ ఉంటే ఆ ఉద్యోగి ఆ సంవత్సర ఆఖరు నెల వేతనం నుండి నిర్బంధ పొదుపు మొత్తాన్ని యావత్తు యజమాని మినహాస్తాడు

పాస్ బుక్కులు యజమానివద్దనే ఉంటాయి అయితే తగు సమయాలలో ఉద్యోగి వాటిని పరిశీలించుకోవచ్చు ఉద్యోగి పదవి విరమణ చేసినప్పుడు కానీ లేక ఆ వ్యక్తిని ఉద్యోగం నుండి తొలగి చినప్పుడు కానీ పాస్ బుక్కులను అతనికి అప్పగిస్తారు ఆ ఉద్యోగి ఒక వేళ మరణిస్తే అతను సూచించిన వారికి కాని లేక వారసులకి కానీ ఈ పుస్తకాన్ని అప్పగిస్తారు.

రెండు పథకాల ప్రతులను హిందీ ఇంగ్లీషు భాషలు రెంటిలోను ముద్రణకు ఏర్పాట్లు చేస్తున్నారు ఈ డిపాజిట్లు తీసుకొనే కార్యాలయాల వద్ద ఇవి లభ్యమవుతాయి. వీటిని ఉచితంగా లభ్యం చేస్తారు ఈ ప్రతులను ప్రాంతీయ భాషలలోకి తరుమారు చేసే ఏర్పాట్లు కూడా తరువాత చేస్తారు.

సోషలిస్టుధ్యేయ సాధనలో ఇండియా తిరోగమనం

—శ్రీ కృష్ణమీనన్

బెంగుళూర్, మే 26 (పి. టి. ఐ)

సోషలిస్టు లక్ష్య సాధనా పథంలో దేశం పురోగమించడానికి బదులు "తిరోగమిస్తున్న"దని శ్రీ వి. కె. కృష్ణమీనన్ వేడుకుడ అన్నారు.

మైసూర్ జర్నలిస్టుల అసోసియేషను ఏర్పాటు చేసిన గోష్ఠిలో సోషలిస్టు లక్ష్యసాధనలో మన దేశం ఎంత వరకు పురోగమించివదని ప్రశ్నించగా గుత్తస్వామ్యం పెరిగిపోయిందని పెచ్చుపెరుగుతున్న ధనికత వ్యక్తిగతాభిప్రాయంగా శ్రీ మీనన్ వివరించారు. సోషలిస్టు లక్ష్యసాధనలో దేశం తిరోగమిస్తున్నదని శ్రీ మీనన్ అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: "మనది సోషలిస్టుదేశం కాదు. పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా పోరాడటానికి యత్నిస్తున్నవారు బహు కొద్దిమంది గుత్తస్వామ్యం బలపడుతున్నది. సోషలిజం వైపు పురోగమనానికి మారుగా తిరోగమనం సాగుతున్నది చెనీస్ దురాక్రమణ కూడా దీనికి కొంతవరకు తోడ్పడుతున్నది".

అమ్రోహాలో వ్యక్తుల మధ్య మాత్రమే పోటీ

అమ్రోహా ఉప ఎన్నిక ఫలితంపై ప్రశ్నించగా ఆ ఉప ఎన్నిక విద్వాంసపాలివదికపై జరిగింది కాదనీ, కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య మాత్రమే పోటీ అనీ, ఉత్తర బొంబాయిలో అలాగే "విభాజాల" సమస్యపై పోటీ జరిగిందని శ్రీమీనన్ వివరించారు. సమర్థతతో ఎన్నికల ప్రచారం నిర్వహించుకొన్న పక్షం గెలుపొందినదని శ్రీ మీనన్ అన్నారు.

హిందీ ఇంగ్లీషు వివాదంపై ప్రశ్నించగా "ప్రజలకు తెలియని భాషమీద చేత శాసనం మాట్లాడింప చేయజాలదు అని శ్రీ మీనన్ సమాధాన మిచ్చారు

3942 మంది భారతయుద్ధ ఖైదీల అప్పగింత

చైనీస్ రక్షణశాఖ ప్రకటన

పెకింగ్ మే 26 (రాయిటర్)

గతనవంబర్ నవంబర్ నెలలలో తమకు ఖైదీలుగా పట్టుబడిన భారత సైనిక సిబ్బంది మొత్తం 3942 మందిని ఇండియాకు అప్పగించినట్లుగా చైనీస్ రక్షణశాఖ నేడు ప్రకటించింది.

వీరిలో 3211 మందిని ఏప్రిల్ 10 నుండి నిన్నటిలోగాను 716 మంది క్షతగాత్రులు అస్వస్థులు అయిన భారత ఖైదీలను పట్టుబడి సైనిక హుమగ్రులు అప్పగించిన సందర్భంలో ఇండియాకు అప్పగింత పెట్టడం జరిగినట్టు ఈ ప్రకటన పేర్కొంటున్నది.

ఇండియా-చైనా సరిహద్దుఉద్రిక్తతను సడలించడానికి పెకింగ్ ప్రభుత్వం పెక్కు చర్యలు గైకొన్నదనీ, "వివాదాన్ని శాంతియుతంగా సత్వరమే పరిష్కరించుకోవాలేదా" అనే విషయం నిర్ణయించుకోవలసింది ఇక భారత దేశమేనని ఈ ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

కార్మికవర్గ ప్రతినిధిగా ఏ.ఐ.టి.యు.సి. కి పరిగణన తక్షణమే రద్దుచేయాలి

ప్రభుత్వానికి ఐ.ఎన్.టి.యు.సి. మహాసభ విజ్ఞప్తి

జైపూర్, మే 26 (పి టి ఐ)

భారత కార్మిక వర్గంలో ఒక భాగానికి మాత్రమే పాలనాధ్యక్షం వహించే ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ను ప్రభుత్వం గుర్తించరాదని, ఆ సంఘానికి చెందిన ప్రతినిధులకు కార్మిక సలహా సంఘాలలో సభ్యత్వం మివ్వరాదని ఐ. యన్ టి యు సి 14వ వార్షిక మహాసభ ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థించింది

ఇక్కడ జరుగుతున్న ఐ. యన్. టి యు సి వార్షిక మహాసభ మొత్తం 15 తీర్మానాలు ఆమోదించింది. నేడు సాయంత్రానికి మహాసభ పరిసమాప్తి చెందినది

ప్రభుత్వం తన కార్మిక విధానాన్ని పునః పరిశీలించి బహుళసంఖ్యాక కార్మికులకు ప్రాతినిధ్యం వహించే ఒక ఒక జాతీయాళయాలుగల సంస్థను గుర్తించాలని ఐ. యన్. టి యు సి తీర్మానం ప్రభుత్వాన్ని కోరింది.

ఐ యన్ టి యు సి ఇతర తీర్మానాలద్వారా, అధిక లాభాలపన్ను నిర్బంధ పొదుపు పథకాన్ని సమర్థించింది.

రసాయనిక పరిశ్రమ శాగితంపరిశ్రమ ఇంజనీరింగ్ విద్యుచ్ఛక్తి పరిశ్రమలకు వర్కింగ్ జర్నలిస్టులకు నూతన వేజ్‌బోర్డు నియమించాలని కూడా ఐ. టి. యు. సి అభ్యర్థించింది

అడిట్ పరిశీలను జాతీయం చేయాలని కూడా కోరింది.

భారత రక్షణ నిబంధనలకింద పారిశ్రామిక నిర్బంధాన్ని ప్రభుత్వరంగంలోను ప్రయివేటు రంగంలోను అధికప్రభావవంతంగా అమలు పరచాలని కూడా ఐ యన్. టి యు. సి కోరింది

స్వేత పత్రిక కార్మిక సంఘాలతీయ సమాఖ్య 18 వ ప్రథమమహాసభ ఈ సారి ఇండియాలో జరగాలని ఐ ఎన్. టి యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వాసవదా సూచించారు

ఈ విషయంపైన కార్యవర్గం ఆలోచించగలదని కూడా శ్రీ వాసవదా అన్నారు

ఐ. యన్ టి యు సి వార్షిక మహాసభను తమ రాష్ట్రాల్లో జరపాలని ఆంధ్రకేరళ ప్రతినిధులు ఆహ్వానించారు

వచ్చే మహాసభ ఎక్కడ జరిగేది కార్యవర్గం నిర్ణయిస్తుంది.

చేటి సమాదేశంలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా కూడా పాల్గొన్నారు

నూతన కార్యవర్గం ఎన్నిక

ఐ యన్ టి. యు. సి కి నూతనాధ్యక్షుడుగా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శ్రీ కాశీనాథ్ పాండే ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. ఆర్. వాసవదానే తిరిగి ఎన్నుకున్నారు.

డాక్టర్ శ్రీమతి పెత్రోయి బోస్ శ్రీ మెఖేల్ జాన్ శ్రీ జి. రామానుజమ్ ఇద్దరు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

కోశాధికారిగా శ్రీ జి. డి. అంబేకర్ ఎన్నికైనారు.

దిగువ వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

డాక్టర్ జి. యన్. పిల్లాయి, యం. యన్. శర్మ, విద్యాదేవ్ శర్మ, ఆయా రామ్‌చేరీ శాలీ ముఖర్జీ, విష్ణు దేవర్, పి పి శర్మ, శాంతిమోహన్ ఆర్. యమ శర్మ, ఖండూభాయి కెదేశాయి, పి యస్ భట్ యస్.యస్ దేశపాండే యస్. యల్ కాశ్మీర్ మధుసూదన్ పి దీక్షిత్, యం. యస్ రామచంద్రన్ హామిలేట్ చేయబడిన సభ్యులు

శ్రీ గోపీశ్వర్, విజయగోపాల్ ఐ. జి దేశాయి యస్. కళత్. కౌశిల్ హెచ్. కులకర్ణి టి. వి ఆనందన్, పి యం. స్టీవెన్ యస్ కె. భట్ డి దురావతి

ఆర్గనైజింగ్ కార్యదర్శులు:

డాక్టర్ జి. యస్ మేల్ కొలు పి శర్మ.

జ. ఫుల్లభాన్ అభిప్రాయం

(వెనుక పేజీ తరువాయి)

లో అధికభాగం పాకిస్తాన్ పరాధీనలోనే కేంద్రీకృతమై ఉంది, ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతున్నది. అని అన్నారు శ్రీ జ. ఫుల్లాభాన్

అయితే మెమొరాండపరిస్థితి విధారంగా మరొకసారికూడా ఇందుకు భిన్నంగా ఏదీ జరగదంటారా అని శ్రీ సి వేణన్ ప్రశ్నించగా అటువంటిది ఏదీజరిగే అవకాశం లేనేలేదని శ్రీ జ.ఫుల్లాభాన్ బదులు చెప్పారు.

రాయిటర్ విలేకరి దిగువ వివరాలు తెలియచేసున్నారు.

కాశ్మీర్ పై మధ్యవర్తిత్వం

కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిగా స్కాండినేవియాకు చెందిన వ్యక్తిని నియమించాలని మూడు నెలలలోగా మధ్యవర్తి తుది నిర్ణయం ప్రకటించాలని మధ్యవర్తి పరిశీలన జరుపుతున్న కాలంలో ఇండియా సైనిక సహాయం స్వీకరించరాదని ఈ షరతులపై మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ అంగీకరించకలదనే మాటనిజమేనా అని శ్రీ స్టీవెన్ ప్రశ్నించారు ఈ షరతుల గురించి తాను వినడం ఇదే ప్రథమమని శ్రీ జఫుల్లాభాన్ బదులు చెప్పారు పాకిస్తాన్ ప్రభుత్వం ఈ షరతులను పేర్కొనుడవచ్చునని అయితే తనకు ఈ విషయంలో ఎటువంటి సమాచారం అందలేదని కూడా అయన చెప్పారు.

అయితే మధ్యవర్తిత్వం లోగడ జరిగిన ప్రయత్నాల వలె సాగే పక్షంలో పరిష్కత్వ వరాలవారు, మధ్యవర్తిత్వానికి సుముఖంగా లేరని తాను విశ్వసిస్తున్నట్లు మధ్యవర్తిత్వం ఒక నిర్దిష్ట మార్గంలో సాగే పక్షంలో, పాక్ ప్రభుత్వం ఈ ప్రతిపాదన గురించి పరిశీలించ కలదని తాను భావిస్తున్నట్టు శ్రీ జఫుల్లాభాన్ సమాధానం ఇచ్చారు.

కాశ్మీర్ సమస్య సత్వరంగా పరిష్కారం కాగలదని ఇండియా పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో ఇటీవల సాగిన చర్చలు సూచించలేదని అయితే ఇతర పద్ధతులను సైతం ప్రయత్నించ వచ్చునని చివరకు ఎటువంటి పరిష్కారమైనా కాశ్మీర్ ప్రజలు అందుకు అంగీకరించ వలసి ఉన్నదని శ్రీ జఫుల్లాభాన్ పేర్కొన్నారు.

ఇప్పుడు - ఎల్లప్పుడూను

మూడు దశాబ్దాల పై చిలుకు నుంచి కూడా

పురుషులు - స్త్రీలు
పిన్నలు - పెద్దలకు

కేశవర్ధిని

భారతదేశంలో
ఇంటింటివసువులలో ఒకటిగా
ప్రత్యేక స్థానాన్ని
అలంకరించింది

తయారు చేయువారు
కేశవర్ధిని ప్రొడక్ట్స్
బ్రాడీపేట రోడ్, కోయంబత్తూరు

ఆకాశవాణి

మంగళవారం 28-5-1963

హైదరాబాద్- ఎ

405.4 మి (740 కిలోసై)

ఉ: 5-30 సుప్రభాత కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 మా కిముశావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 వస్తుతాంశం 7-30 హిందూస్థానీ సంగీతశకల 7-30 సుగమసంగీత: 7-45 శాస్త్రీయసంగీత 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడ వరకు 9-00 వ్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వరకు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వరకు 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ 5-05 ప్రాంతీయ వార్తలు 6-21 సుగమ్ సంగీతం: 6-30 నగరవాణి 6-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడశ్రోతలకు 7-30 హైదరాబాద్ బి వరకు 7-45 రేడియో వార్తా బాహిని 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 జి మీవాడి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 బ్రహ్మానాయుడు నాటిక 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి

89.42 మి 3.55 కిలోసై)

8-00 హైదరాబాద్ వరకు 9-00 ప్రసార సమాప్తి.

42.02 మి 7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరకు 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి

60.12 మి 4990 కిలోసై)

సా: 5-00 హైదరాబాద్ ఎ వరకు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పాహిత్య సందిని 7-45 హైదరాబాద్ ఎ వరకు 9-30 హైదరాబాద్ ఎ వరకు 10-35 వాతావరణ మూచన జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మి (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటివిశేషం 7-20 చదరంగం కదంబ కార్యక్రమము 7-30 సూపర్ వర్మ 8-00 ఆంగ్లమునవార్తలు 8-15 దేశభక్తి గేయాలు 8-30 శిష్ట ప్రయ్యాయ్య శాస్త్రి: పయెలిక్